


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 243 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 10 జనవరి 2026 | వెల : 4/-


# వివాదాలు వద్దు

## పరస్పర సహకారం అవసరం



- తెలంగాణ రాష్ట్రానికి పంచాయితీ కావాలా?, నీళ్లు కావాలా? అని అడిగితే తాను నీళ్లే కావాలని కోరుకుంటా
- నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదు
- రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలి
- మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని పిలుపు
- ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దు
- అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదు
- రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన
- కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్

కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఈ-సిటీలో సుజెన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా యూనిట్ ప్రారంభోత్సవంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రానికి పంచాయితీ కావాలా?, నీళ్లు కావాలా? అని అడిగితే తాను నీళ్లే కావాలని కోరుకుంటానని స్పష్టం చేశారు. వివాదం కావాలా?, పరిష్కారం కావాలా? అని అడిగితే పరిష్కారమే కావాలని కోరుకుంటానని ఆయన అన్నారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన - మిగతా3లో



## భారత విదేశాంగ విధానం ఊగిసలాడుతోంది

- ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ మౌనం సరికాదు!
- చైనా కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల యోచనపై ఖర్గే ఫైర్
- గల్వాన్‌లో అమరులైన సైనికులను మోదీ అవమానించారు
- చైనాకు భారత ప్రధాని క్లీన్‌చిట్ ఇచ్చారు
- ఇప్పుడు చైనా కంపెనీలకూ రెడ్ కార్పెట్ పరుస్తున్నారు
- ధ్వజమెత్తిన కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే

## 4 వారాల్లో పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియ పూర్తి చేయండి



- డీజీపీగా శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ సామాజిక కార్యకర్త ధన్ గోపాల్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు
- నియామక ప్రక్రియపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా
- నిబంధనల ప్రకారం డీజీపీ పదవీ విరమణ పొందే సమయానికి మూడు నెలల ముందే యూపీఎస్సీకి ప్యానెల్ పంపాలి

హైదరాబాద్

తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయన నియామకాన్ని రద్దు చేయాలంటూ దాఖలైన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రెగ్యులర్ డీజీపీ నియామకానికి సంబంధించిన ప్రక్రియను నాలుగు వారాల్లో ముగించాలని యూపీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. నియామక ప్రక్రియపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది. డీజీపీగా శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ సామాజిక కార్యకర్త ధన్ గోపాల్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం - మిగతా3లో



## గాజాలో పాక్ సైన్యం వద్దు... నమ్మకం లేని దేశాలతో పనిచేయలేం

- గాజాలో శాంతి పరిరక్షణ దళంలో పాకిస్థాన్ పాత్రను తిరస్కరించిన ఇజ్రాయెల్
- నమ్మకం, దౌత్య సంబంధాలు లేని దేశాలతో కలిసి పనిచేయలేమని స్పష్టీకరణ
- హమాస్‌కు పాక్ ఉగ్రసంస్థలతో సంబంధాలున్నాయని ఇజ్రాయెల్ ఆరోపణ
- ముందు హమాస్‌ను పూర్తిగా నిర్మూలించాకే పునర్నిర్మాణం అంటున్న ఇజ్రాయెల్

## 'బీజేపీ అంటే భ్రష్ట జనతా పార్టీ'

- డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలపై రాహుల్ ఫైర్
- పేదలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజల అభివృద్ధిలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపణ
- బీజేపీలో పై నుంచి కింది స్థాయి వరకు అవినీతి, అధికార దుర్వినియోగం వ్యాప్తి చెందింది





## మోదీ ఫోన్ చేయలేదన్న అమెరికా వ్యాఖ్యలపై స్పందించిన భారత్

- మోదీ, ట్రంప్ ఎనిమిదిసార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారన్న భారత్
- పరస్పర ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందం కోసం ఇరుపక్షాలు సంప్రదింపులుజరిపాయని వెల్లడి
- పలుమార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చామన్న భారత్

## ఢిల్లీ దాకా వచ్చి మనూ విద్యార్థులతో కలిసి పోరాడుతాం



- ఓఆర్ఆర్ కోసం మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ గతంలో 32 ఎకరాలు ఇచ్చింది
- యూనివర్సిటీ భూములపై రేవంత్ సర్కార్ విరుచుకుపడుతుంది
- రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని రాహుల్ గాంధీ చేస్తున్నది ఇదేనా
- మైనార్టీలపై ప్రేమ అంటే ఇదేనా ?
- చేతగాని సన్యాసి రాహుల్ గాంధీ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

యూనివర్సిటీ భూములపై కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్‌తో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ) విద్యార్థులు సమావేశమయ్యారు. యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం - మిగతా3లో

## ఘోర ప్రమాదం.. బస్సు లోయలో పడి ఏడుగురు మృతి



## దేశంలో ఆందోళనలు... ట్రంప్‌పై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తీవ్ర ఆగ్రహం

- ఇతర దేశాలకు చెప్పే ముందు సొంత దేశంపై దృష్టి సారించాలని ట్రంప్‌కు సూచన
- విదేశీ శక్తుల చేతుల్లో కిరాయి సైనికుల్లా వ్యవహరించే వారిని సహించేది లేదని హెచ్చరిక
- ఇతర దేశాధ్యక్షుడిని సంతోష పెట్టేందుకు సొంత వీధులను నాశనం చేస్తున్నారని ఆగ్రహం

# రాష్ట్రంలో బకాయిల పంచాయితీలు

- పాత గాయాలను మాన్పుతాయా
- కొత్త వివాదాలను తీసుకొస్తాయా
- ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో గాడి తప్పిన గ్రామ పాలన
- పంచాయతీ ట్రాక్టర్‌లో డీజిల్ కూడా పోయలేని దుస్థితి
- సిబ్బందికి జీతాలు ఇవ్వలేక చేతులెత్తేసిన కార్యదర్శులు
- కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కానుండటంతో పాత సర్పంచుల్లో ఆశలు




హైదరాబాద్

గ్రామపంచాయతీల్లో రెండేళ్లుగా పాలకవర్గాలు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడం, నిధుల మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం ప్రదర్శించటం తదితర కారణాలతో గ్రామ పాలన గాడితప్పింది. కొన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తమైంది. పంచాయతీ ట్రాక్టర్‌లో డీజిల్ కూడా పోయలేని దుస్థితి దాపురించింది. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక కార్యదర్శులు చేతులెత్తేశారు. అనేక చోట్ల గత పాలకవర్గాలతో పాటు, ప్రత్యేకాధికారుల పాలనలో కార్యదర్శులు సొంత డబ్బులతో చేపట్టిన పనులకు ఇప్పటికీ పైసా విడుదల కాలేదు. ఇటీవల పంచాయతీ ఎన్నికలు ముగిసి నూతన పాలకవర్గాలు - మిగతా3లో

# అహంకార వ్యాఖ్యలకు యువజన కాంగ్రెస్ ఘాటైన సమాధానం

**కేటీఆర్ దిష్టిబొమ్మ ఉరి..**

**మెదక్‌లో యూత్ కాంగ్రెస్ ఆగ్రహ గర్జన..**






**రామాయంపేట్,జనవరి09(సూర్యరేఖ)** లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై, అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గార్ల పై బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన అసభ్యకర, అహంకారపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మెదక్ పట్టణంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు రోడ్డెక్కాయి.తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జి సయ్యద్ ఖాలీద్,ల ఆదేశాల మేరకు,మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పరశురాం గౌడ్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. "జై కాంగ్రెస్","కేటీఆర్ డౌన్ డౌన్"అనే నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించుతూ కేటీఆర్ దిష్టిబొమ్మను ఉరి తీయడం ద్వారా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కమ్మరి రమేష్ చారి మాట్లాడుతూ..రాహుల్ గాంధీ వంటి జాతీయ నాయకుడిపై, అలాగే ప్రజల మద్దతుతో సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమర్శలు కాదని,అవి వ్యక్తిగత దూషణలని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి పునరావృతమైతే పరిస్థితులు తీవ్ర రూపం దాల్చుతాయని హెచ్చరించారు. రాహుల్ గాంధీ,సోనియా గాంధీ కుటుంబం దేశం కోసం, ప్రజాస్వామ్యం కోసం చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని, సోనియా గాంధీ త్యాగం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీపై గానీ, పార్టీ నాయకులపై గానీ అనవసరంగా నోరు పారేస్తే ఊరుకునేది లేదని స్పష్టమైన హెచ్చరిక చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మెదక్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్,నాయకులు మహేందర్, మెదక్ మండల యూత్ అధ్యక్షులు కొమ్ము పవన్, ఘనపూర్ మండల యూత్ అధ్యక్షులు రిజ్వాన్, అలాగే రాము వినోద్, సతీష్ విష్ణు,శ్రావణ్,దేవయ్య, తేజ తదితర యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఉద్యమాలు ఉధృతం చేస్తామని స్పష్టం చేస్తూ, ఈ నిరసన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# రాహుల్‌గాంధీ,సీఎం రేవంత్ లపై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు





**రాజేంద్రనగర్,జనవరి09(సూర్యరేఖ)** కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు.కేటీ రామారావు చేసిన ఇలాంటి వ్యాఖ్యలు రాజకీయాల్లో సరైనవి కావని హితవు పలికారు. ఈ మేరకు రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్,భవ్యజి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం బస్టాండ్ సమీపంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి,జిల్లా ఇన్‌ఛార్జ్ సంతోష్ గౌడ్,నియోజవర్గ ఇన్చార్జి సైనికేష్, నియోజవర్గ అధ్యక్షుడు జన్నికుంట్ల మహేష్ గౌడ్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు చెందు యాదవ్,జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు సంజయ్ స్వప్న,దయాగౌడ్,కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షుడు దళపతి,మండల అధ్యక్షులు ప్రేమ్,అజయ్ అమర్ ప్రశాంత్ రెడ్డి,కిరణ్ గౌడ్,గోపాలకృష్ణ విజయ్ యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐప్యాక్ దాడులకు నిరసనగా మమత భారీ ప్రదర్శన...

# సీజేఐను ఆశ్రయించిన ఈడీ



**కోల్‌కతా:** ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చ కెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఐప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారంరోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం నాడు తిరిగి విచారణ చేపట్టనున్నారు.

**సీజేఐకి ఈడీ విజ్ఞప్తి**

కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం నాడు ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఒకవైపు కోర్టు విచారణ జరుగుతుండగా మరోవైపు ఈడీ దాడులకు నిరసనగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జాదవ్‌పూర్ నుంచి హజ్రా క్రాసింగ్ వరకూ 5 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు.

**ఆరోపణల పర్వం**

ఏం చేసైనా సరే పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని మమతా బెనర్జీ, తృణమూల్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. టీఎంసీ చీఫ్ అవినీతి ఊబిలో కూరుకుపోయారని, ఈడీ అధికారులను బెదిరిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. మమతా చర్యల వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని.. తనను, తమ పార్టీని చిక్కుల్లోకి నెట్టే కీలకమైన సమాచారాన్ని తొలగించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

## గాజాలో పాక్ సైన్యం వద్దు...

## నమ్మకం లేని దేశాలతో పనిచేయలేం



గాజాలో శాంతిని పర్యవేక్షించేందుకు ఉద్దేశించిన అంతర్జాతీయ బలగాల్లో పాకిస్థాన్ సైన్యాన్ని కూడా చేర్చాలన్న ప్రతిపాదనను ఇజ్రాయెల్ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము విశ్వసించని, సరైన దౌత్య సంబంధాలు లేని దేశాలతో కలిసి పనిచేయలేమని స్పష్టం చేసింది. అమెరికా ప్రతిపాదించిన ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్‌లో పాకిస్థాన్ సైన్యాన్ని కూడా భాగం చేయాలని వాషింగ్టన్ భావిస్తున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ఈ మేరకు తన అధికారిక వైఖరిని వెల్లడించింది. భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించారు. "మేము నమ్మకంగల దేశాలతోనే కలిసి పనిచేయగలం. పాకిస్థాన్‌తో మాకు అలాంటి సంబంధాలు లేవు" అని ఆయన తేల్చిచెప్పారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కర్-ఏ-తోయిబా, జైష్-ఏ-మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలతో హమాస్‌కు సంబంధాలు బలపడుతున్నాయని ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసింది. గత మూడేళ్లుగా హమాస్ సీనియర్ కమాండర్ నజీ జహీర్ తరచూ పాకిస్థాన్‌లో పర్యటించి ఆయా సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతున్నట్లు తమ వద్ద ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని అజార్ పేర్కొన్నారు. గాజాలో ఎలాంటి రాజకీయ పరిష్కారం లేదా పునర్నిర్మాణం చేపట్టాలన్నా ముందుగా హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడం తప్పనిసరి అని ఇజ్రాయెల్ గట్టిగా చెబుతోంది. హమాస్ ఉనికిలో ఉండగా శాంతి పరిరక్షణ దళాలను పంపడంలో అర్థం లేదని, హమాస్‌తో పోరాడటానికి చాలా దేశాలు సిద్ధంగా లేవని ఆయన గుర్తుచేశారు. ఈ అంశంపై ఇజ్రాయెల్ ఇంత బహిరంగంగా, అధికారికంగా స్పందించడం ఇదే మొదటిసారి.

## మోదీ ఫోన్ చేయలేదన్న అమెరికా

## వ్యాఖ్యలపై స్పందించిన భారత్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని మోదీ ఫోన్ చేయకపోవడం వల్లే భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదరలేదన్న అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. లుట్నిక్ వ్యాఖ్యలను భారత్ తప్పుబట్టింది. ఇరుదేశాలకు సంబంధించి వివిధ అంశాల్లో గత సంవత్సరం ప్రధాని మోదీ, ట్రంప్ ఎనిమిదిసార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అదనపు ఆంక్షలు విధించే బిల్లుపై తమకు అవగాహన ఉందని, ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది. అమెరికా వాణిజ్య శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలను చూశామని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు గత సంవత్సరం ఫిబ్రవరి 13 నాటికే ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయని అన్నారు. నాటి నుంచి పరస్పర ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందం కోసం ఇరుపక్షాలు పలుమార్లు సంప్రదింపులు జరిపాయని తెలిపారు. వీటికి సంబంధించి అమెరికా మంత్రి వ్యాఖ్యల్లో స్పష్టత కనిపించలేదని అన్నారు. పలుమార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చామని, ఇప్పటికీ దీనిపై ముందుకు వెళ్లడానికి ఆసక్తిగా ఉన్నామని అన్నారు.

## దేశంలో ఆందోళనలు...

## ట్రంప్‌పై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తీవ్ర ఆగ్రహం



ఇరాన్‌లో 13వ రోజు ప్రభుత్వ వ్యతిరేక అల్లర్లు కొనసాగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఉద్దేశించి ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతర దేశాలకు సూచనలు చేసే ముందు సొంత దేశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. దేశంలోని ఆందోళనకారులకు సైతం ఆయన హెచ్చరిక జారీ చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మల్లా వ్యవహరించే వారిని సహించే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇతర దేశాధ్యక్షుడిని సంతోషపెట్టేందుకు సొంత వీధులను నాశనం చేసుకుంటున్నారని ఇరాన్ ఆందోళనకారులను ఉద్దేశించి అన్నారు. సొంత దేశంలో అశాంతిని రగిలించేందుకు పాశ్చాత్య శక్తులకు కొందరు వంత పాడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రవాసంలో తలదాచుకున్న యువరాజు రెజా పహ్లావి ఇచ్చిన పిలుపు మేరకు ఇరాన్‌లో ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్ల పైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. దేశంలో ఇంటర్నెట్, టెలిఫోన్ సేవలు నిలిపివేసినప్పటికీ ఆందోళనకారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ స్పందించారు.

## ఘోర ప్రమాదం..

## బస్సు లోయలో పడి ఏడుగురు మృతి



హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోయింది ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం సిర్మౌర్ జిల్లాలోని రేణుకాజీ అసెంబ్లీ నియోజకవర్గంలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ప్రైవేటు బస్సు ప్రయాణికులతో వెళ్తోంది. అయితే బస్సు హరిపుర్ధార్ మార్కెట్ సమీపంలోకి రాగానే ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి 60 మీటర్ల లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భావితరపు సైంటిస్టులను తయారుచేసిన ఉపాధ్యాయులు

**కామారెడ్డి,జనవరి09(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ నేడు మూడవ రోజుతో ముగిసింది.రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 870 ప్రదర్శనలు 1700 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని 7విభాగాలలో అద్భుతమైన ప్రదర్శనను చూపి జూనియర్, సీనియర్,నేషనల్ మరియు సౌత్ ఇండియా స్థాయిలకు ప్రతి విభాగం నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేయడం చేశారు స్థానిక శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి నేడు కూడా ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను అభినందించడమే కాకుండా ఒక్కొక్కరికి ప్రాజెక్టు వారీగా వివరాలను అడిగి తెలుసుకుని అవి సమాజానికి ఏవిధంగా ఉపయోగపడతాయో ఏ ఉద్దేశంతో తయారు చేశారు తెలుసుకొని వ్యక్తిగతంగా అభినందించడం జరిగింది.చివరగా ముగింపు సమావేశం శాసనసభ్యులు కాటిపల్లి



వెంకటరమణారెడ్డి అధ్యక్షతన చిన్నమైల్ అంజా రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా ప్రారంభించుకోవడం జరిగింది.సైన్స్ ఫెయిర్ సందర్భంగా ప్రదర్శించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన సభాధ్యక్షులు రమణా రెడ్డి ఉపాధ్యాయులు పాత్ర గురించి సమాజంలో ఉన్నతమైనదిగా ప్రతి విద్యార్థిని ఎన్నడూ మర్చిపోని విధంగా ఉంటుందని కొనియాడారు.

# నియోజకవర్గం ప్రజలను పట్టించుకోవడంలో ఎమ్మెల్యే వైఫల్యం

నియోజకవర్గం ముక్కలవుతున్న ఎమ్మెల్యే ఎందుకు ప్రశ్నించడం లేదు..
రాజేంద్రనగర్ ను హైదరాబాద్ లో కలుపడాన్ని వ్యతిరేకిస్తున్నాం..
ప్రభుత్వ రాజేంద్రనగర్ కు చేస్తున్న అన్యాయం పట్ల మండిపాటు..
మజ్లీస్ పార్టీ కోసమే ఇలాంటి తప్పుడు నిర్ణయాలు..
రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్ కార్పొరేషన్ లో కలపొద్దు.
అడ్డుకోవడంలో ఎమ్మెల్యే నిర్లక్ష్యాన్ని ఖండించిన నాయకులు
రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్‌దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి







**రాజేంద్రనగర్,జనవరి09(సూర్యరేఖ):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలను స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని,ఇలాంటి ఎమ్మెల్యే స్థానిక ప్రజలకు అవసరమా అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్‌దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మజ్లీస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వం వత్తాసు పలికేందుకే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఉన్నట్టుండి రాజేంద్రనగర్ ను హైదరాబాద్ కమిషనరేట్ లో కలపాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.కేవలం కుట్ర పూరితంగా ఒక ప్రాంతాన్ని తీసుకెళ్లి మజ్లీస్ పార్టీకి ధారాదత్తం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని వివరించారు.హైదరాబాద్ కమిషనరేట్ లో కలుపడమే కాకుండా రేపు హైదరాబాద్ కార్పోరేషన్ లో కలిపే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ కార్పొరేషన్ లో ఏర్పడ్డ 300 డివిజన్లతో ఒకే కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని లేదంటే 100 డివిజన్ ల చొప్పున మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డివిజన్ల డీలిమిటేషన్ లో కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. డిలిమిటేషన్ ల ద్వారా హైదరాబాద్ కార్పొరేషన్ ను ఎంఐఎం పార్టీకి ధారాదత్తం చేస్తుందని మండిపడ్డారు. డివిజన్ లో పారదర్శకత పాటించలేదని ఎంఐఎంకు అనుకూలంగా ఉన్న డివిజన్లలో తక్కువ ఓటర్లను చేర్చారని మిగతా ప్రాంతాల్లో 50 వేలకు ఒక డివిజన్ చొప్పున ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. శేరిలింగంపల్లి కార్పోరేషన్,మల్కాజ్ గిరి కార్పోరేషన్ లను ఏర్పాటు చేస్తూ హైదరాబాద్ కార్పోరేషన్ ను ఏర్పాటు చేసి మజ్లీస్ వారికి మేలు చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వివరించారు. రాజేంద్రనగర్,శంషాబాద్ జోన్లను అందులో కలిపే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది ప్రభుత్వ కుట్రకు గురవుతుందని తెలిపారు.భవిష్యత్తులో రంగారెడ్డి జిల్లా అస్తిత్వం కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని మండిపడ్డారు. ఈ నియోజకవర్గం ప్రజలకు ఇలాంటి శాసనసభ్యుడు అవసరమా రాజకీయం లో ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్న ఇలాంటి నాయకుని వేషాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ప్రజలకు ఏదో ఒరగబెడుతామని అధికార పార్టీలోకి పోవడమే తప్ప ప్రజలకు చేసిందేంటో చెప్పాలని ప్రశ్నించారు. నియోజకవర్గాన్ని ఇలా హైదరాబాద్‌లో కలుపుతుంటే స్థానిక శాసనసభ్యుడు ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను శాసనసభలో మాట్లాడే పరిస్థితిలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లేరని మండిపడ్డారు.ఏ రోజైనా శాసనసభలో మాట్లాడారా అని ప్రశ్నించారు. హైదరాబాద్ కమిషనరేట్ లో ప్రజల కార్పోరేషన్ లో పోవాలని లేదని అన్నారు. వార్డుల విభజనలో స్థానిక ప్రజలకు తమకు అన్యాయం జరిగిందన్నారు. శాసనసభ్యునిగా ఎందుకు మాట్లాడలేక పోయావని ప్రతి ఒక్కరూ ప్రజల పక్షాన పోరాడితే విదేశాలు తిరగడానికి పోయాడని మండిపడ్డారు.రాజేంద్రనగర్ నుంచి భూములు తీసుకొని ప్రభుత్వం అమ్ముకుంటే కనీసం నియోజకవర్గం ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు.కనీసం ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకునే అధ్వాన్న పరిస్థితిలో స్థానిక ఎమ్మెల్యే ఉండటం గమనార్హన్నారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అడికె జనార్ధన్, బుచ్చిరెడ్డి,నవారు మురళీధర్ రెడ్డి, సంతోష్ గౌడ్,జోగి రవి,రావుల భాస్కర్,తలారి చిన్న, శ్రీకాంత్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మజార్,రామకృష్ణారెడ్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ డీసీపీని సన్మానించిన మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు

**రాజేంద్రనగర్,జనవరి09(సూర్యరేఖ):** రాజేంద్రనగర్ జోన్ డీసీపీగా ఎస్.శ్రీనివాస్ నూతనంగా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందని మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ రాజేంద్రనగర్ సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మాంచారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం,జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్,ఎడ్లకాడి చంద్రశేఖర్,బిఆర్ సుమన్,కవ్వగూడం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్,జనవరి09 (సూర్యరేఖ) :** నూతన సంవత్సరంలో ప్రజల సమస్యలపై ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు నిరంతరం పని చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,యువ నాయకులు కార్తీక్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ పార్టీ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నూతన ఏడాదిలో ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ తరపున కృషి చేయాలని వివరించారు.ఈ కార్యక్రమంలో సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్,షేక్ నయీమ్,అబ్దుల్ రెహమాన్, సయ్యద్ అమీర్,మొహమ్మద్ అక్రమ్,మొహమ్మద్ ఇబ్రహీం,షేక్ సలీం దేవుడాస్ మొహమ్మద్ దౌలత్,మొహమ్మద్ షకీల్,రాధా,సారాబ్ సింగ్ మొహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## మందిపల్లిలో ఘనంగా రంగవల్లుల పోటీలు..



UPS మందిపల్లి సంక్రాంతి సంబరాలు



**ధన్వాడ,జనవరి09(సూర్యరేఖ)** ధన్వాడ మండలం,మందపల్లి ప్రాథమిక పాఠశాలలో రంగవల్లి పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలు రంగురంగుల ముగ్గులను వేశారు.పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్ల పోటీల్లో బాలికలు పాల్గొని ముగ్గులను వేశారు.అదే విధంగా ధన్వాడలో పలు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో రంగవల్లుల పోటీలను నిర్వహించారు విద్యార్థినిలు ముగ్గులను వేసి రంగులు వేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు




**రాజేంద్రనగర్,జనవరి09(సూర్యరేఖ) :** స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శనీయుడని భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ పార్టీ గోల్కొండ గోషామహాల్ జిల్లా ఇంచార్జ్ వై.శ్రీధర్ అన్నారు.ఈ మేరకు బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో స్వామి వివేకానంద 163 వ జయంతి కార్యక్రమాలపై చర్చించారు.అందులో భాగంగా బీజేపీ రాజేంద్రనగర్ యువమోర్చ తరపున ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఈ టోర్నమెంట్ రాజేంద్రనగర్ డివిజన్ నుంచి 15 టీంలు రావడం జరిగిందన్నారు. 10,11 వ తేదీలలో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 11వ తేదీ సాయంత్రం 4 గంటలకు రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జి బాబురావు పవన్,రాజ్,వై గోపాల్,దయాకర్,ఎస్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా లావణ్య

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గా సికింద్రాబాద్ జిల్లా, యూనివర్సిటీ పీజీ కాలేజీ విద్యార్థి లావణ్య ఎన్నికయ్యారు. ఈనెల 3,4,5 తేదీల లో శంషాబాద్ లో జరిగిన 44వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షులు డా రావల కృష్ణ సార్ నూతన కార్యవ ర్గంను ప్రకటించగా సికింద్రాబాద్ నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా లావణ్య,శ్రీరామ్, గౌతమ్ రెడ్డి దక్కింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గం లో అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో, విద్యార్థులలో జాతీయవాదం పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. నాయకులు యువజన నాయకులు పలువురు అభినందనలు తెలిపారు...

## తండ్రులను కోల్పోయిన బీటెక్ విద్యార్థులకు కేసీఆర్ ఆర్థిక భరోసా

**హైదరాబాద్ :** మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదవశాత్తూ తండ్రులను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఇద్దరూ ఇంజినీరింగ్ విద్యార్థులకు కాలేజ్ పూర్తి ఫీజు చెల్లించడంతో పాటు ఇతర అవసరాలకు గాను ఆర్థికసాయం అందించి భరోసా కల్పించారు. వారికి ధైర్యం చెప్పి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.గజ్వేల్ నియోజకవర్గంలోని కెసిఆర్ దత్తత గ్రామమైన ఎర్రవెల్లి గ్రామానికి చెందిన రైతు చిన్రాజు సత్తయ్య ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మరణించాడు. ఆయన కుమారుడు నవీన్ స్థానిక ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన మరో రైతు పెద్దోళ్ల సాయిలు ప్రమాదవశాత్తూ కొన్ని సంవత్సరాల క్రితం మరణించాడు. ఆయన కుమారుడు అజయ్ కూడా బీటెక్ చదువుతున్నాడు. అయితే తండ్రులు లేకపోవడంతో పీజులు చెల్లించడానికి ఇబ్బందిపడుతున్న విషయాన్ని ఆ గ్రామానికి చెందిన కొందరు పార్టీ నాయకులు కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన వారిని చేరదీయడంతో పాటు వారి ఇంజనీరింగ్ చదువు పూర్తికాలపు ఫీజులకు సరిపోయే చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా కష్టపడి మంచిగా చదువుకొని మంచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కేసీఆర్ వారిని దీవించారు. ఏదైనా డబ్బుల సమస్య వస్తే తన దృష్టికి తీసుకురండి అని భరోసా ఇచ్చారు. విద్యుత్ ప్రమాదంలో మరణించిన చిన్రాజు సత్తయ్య కుటుంబానికి సంబంధిత విద్యుత్ శాఖ నుంచి చట్టపరంగా అందే ఆర్థిక తదితర సాయం గురించి పర్యవేక్షించి వారికి న్యాయం జరిగేలా చూడాలని తన వ్యక్తిగత కార్యదర్శి నాగేందర్ రెడ్డిని కేసీఆర్ ఆదేశించారు.

# కస్తూరిబాగాంధీ విద్యాలయాలు,ప్రభుత్వ సంక్షేమ పాఠశాలను.. తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**కొల్చారం,జనవరి09(సూర్యరేఖ)** మెరుగైన వసతులు అమలుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం కొల్చారం మండలం కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి బాలికలకు అమలవుతున్న సౌకర్యాలు,విద్యా బోధన,పరిసాల పరిశుభ్రత,మెనూ,సంబంధిత వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...మండల ప్రత్యేక అధికారులతో జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవీల సంక్షేమ పాఠశాలల్లో వసతి గృహాలు ప్రత్యేక పరిశీలనలు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఉన్న వసతులు,ఇంకా మెరుగైన వసతులు,కల్పన సంక్రాంతి సెలవు దినాల్లో క్లీనింగ్ యాక్టివిటీ అమలు చేస్తున్నట్లు వివరించారు.సంక్రాంతి సెలవు దినాల వారం రోజుల్లో మరలా వారు సెలవులు తర్వాత తిరిగి వచ్చేసరికి పరిశుభ్రత ,ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తూ బాల,బాలికల చదువులకు ఎటువంటి అంతరాయం కలవకుండా వసతులు మెరుగుపరచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తరగతి గదుల దగ్గర నుంచి, స్టోర్ రూమ్,కిచెన్ షెడ్ వరకు,క్లీనింగ్ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కే.జీ.బీ.వీలు,సంక్షేమ పాఠశాలలో వసతి గృహాలు పరిశుభ్రతలో భాగంగా బాలికలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం జిల్లావ్యాప్తంగా అన్ని కేజీ బీవీలు లతోపాటు అన్ని సంక్షేమ వసతి గృహాలలో క్లీనింగ్ యాక్టివిటీ అమలు ఉపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, కొల్చారం తాహసిల్దార్ శ్రీనివాసాచారి,సంబంధిత కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నేతాజీనగర్ ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు







**మైలార్ దేవ్ పల్లి,కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి జగదీష్**

**రాజేంద్రనగర్,జనవరి09(సూర్యరేఖ)** సంక్రాంతి ఉత్సవాలు మన సంస్కృతి,సంప్రదాయాలకు అద్దం పడుతాయని మైలార్ దేవ్ పల్లి,కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి జగదీష్ అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన ముగ్గుల పోటీల్లో బహుమతులను అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. ఇలాంటి కార్యక్రమాలు మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతాయని అన్నారు. భావి తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ బీ.ప్రమీలా జీ.మమత ఏ.మహేశ్వర్, ఎస్.లక్ష్మిలు పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి జగదీష్ వెంకట్ రామ్ శ్రీనివాస్,శ్యామ్ కిషోర్ సూరి సింహాచలం,వేణు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలి

**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**జిల్లా పోలీస్ శాఖకు డిటిఓ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత సైన్‌బోర్డుల వితరణ...**

**విద్యార్థుల భద్రతే లక్ష్యంగా రోడ్డు భద్రత చర్యలు..**

**వాహనదారులు ట్రాఫిక్ నిబంధన లు తప్పనిసరిగా పాటించాలి..**




**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి09 (సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం రోడ్డు భద్రతకు సంబంధించిన సూచిక బోర్డులను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్,ఆర్టిఏ మెంబర్‌తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిటిఓ అధికారి మెగాగాంధీ,ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్ కలిసి రోడ్డు భద్రత నియమాలు,రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ జోన్ ప్రాం తాల్లో ఏర్పాటు చేయుటకు"గోస్లో",సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు,మద్యం సేవించి వాహనాలు నడపరాదు,మితిమీరిన వేగంతో వాహనాలు నడప రాదని,త్రిబుల్ రైడింగ్ చేయరాదు,రాంగ్ రూట్లో వాహనాలు నడపరాదు అనే స్లోగన్లతో రూ పొందించిన మొత్తం18 రోడ్డు భద్రత సూచికల బోర్డులను జిల్లా పోలీస్ శాఖకు వితరణ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా పాఠశాలలు కళాశాలల సమీప ప్రాంతా ల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన దారులు నెమ్మదిగా తమ వాహనాలను నడ పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూ ల్ హాక్,డీఎస్పీలు నల్లపు లింగయ్య మహే ష్,ఆర్ఐలు నరసింహా,విజయ్ భాస్కర్,ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నియమాలను ప్రతీ ఒక్కరు పాటించాలి..

**ఎంవిఐ కాసిమ్ సాహెబ్**



**మందమర్రి,జనవరి09(సూర్యరేఖ)** రహదారి భద్రత నియమాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని మంచిర్యాల మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కాసిం సాహిబ్ కోరారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో రోడ్డు నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జనవరి ఒకటి నుండి 31వరకు జరుగుతున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలకు,విద్యార్థులకు,వాహన దారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.వాహన దారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, ద్విచక్ర వాహనం దారులు హెల్మెట్,కారు యజమానులు సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలన్నారు.18 సం,, నిండకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు జే.పురుషోత్తం,ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, దయాకర్ రవీందర్,జీవన్,విద్యార్థులు పాల్గొన్నారుద

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు..




**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జనవరి09 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో వివిధ పాఠశాలవిద్యార్థిని,విద్యార్థులు గ్రామంలో వీధుల గుండా ర్యాలీ కార్యక్రమం నిర్వహించగా,ఆ క్రమంలో జిల్లా ఆర్టిఏ అధికారిని దీపికగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని,రోడ్డు భద్రత గురించి మాట్లాడుతూ...వాహనదారులు రహదారిపై వాహనాలపై వెళ్లేటప్పుడు సెల్ ఫోను వాడకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలని, రిజిస్ట్రేషన్ లేని వాహనాలపై తగు చర్యలు చేపడతామని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినీ,విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి,విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు,ముగ్గుల పోటీలో ప్రతిభ చూపించిన విద్యార్థులను అభినందించారు.ఈకార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్,మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ),ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు విజయవంతం చేశారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,జనవరి09(సూర్యరేఖ)** బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి,బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ,బాలల సంక్షేమ కమిషన్ చైర్మన్ మహమ్మద్ వహీద్ లతో కలిసి సంక్షేమ శాఖల అధికారులు,పోలీసు,కార్మిక విద్య, వైద్య-ఆరోగ్య, పౌరసంబంధాల శాఖల అధికారులతో ఆపరేషన్ స్మైల్ అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...బాలల హక్కులను కాపాడి వారికి మంచి భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు.బడి బయట పిల్లలు,మధ్యలో బడి మానివేసిన పిల్లలు,బాల కార్మికులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని తెలిపారు.ఈ నెల1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో ఆపరేషన్ స్మైల్ నిర్వహించడం జరుగుతుందని,ఇటుక బట్టీలలో పనిచేసే వారి పిల్లలను పాఠశాలలో చేర్పించడం, అవసరమైన పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్.దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత,బాలల పరిరక్షణ కమిటీ అధికారి ఆనంద్,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి చైనా మాంజాపై సంపూర్ణ నిషేధం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎస్ఐ దేవాపూర్





**బెల్లంపల్లి,జనవరి09(సూర్యరేఖ)** సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరేయడం మన సంప్రదాయమని,అయితే చైనా మాంజా (సింథటిక్/నైలాన్ దారం) వినియోగం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం కలిగే అవకాశం ఉందని ఎస్ఐ దేవాపూర్ తెలిపారు.ఈ దారం వాహనదారులకు తీవ్ర గాయాలు,విద్యుత్ షాక్‌లు కలిగించడంతో పాటు పక్షులు,జంతువులు, పర్యావరణానికి తీవ్ర ముప్పు తెస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ చట్టం1986 ప్రకారం చైనా మాంజా తయారీ,విక్రయం,నిల్వ,రవాణా, వినియోగం పూర్తిగా నిషేధించబడిందని, నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నిషేధాన్ని అమలు చేయడానికి ప్రత్యేక పోలీసు బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు.ప్రజలు సంప్రదాయ కాటన్ దారం మాత్రమే వాడాలని పిల్లలపై తల్లిదండ్రులు పర్యవేక్షణ వహించాలని చైనా మాంజా విక్రయంపై సమాచారం ఉంటే 100కు తెలియజేయాలని కోరారు.

# కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి,జనవరి09(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గం,దోమకొండ మండలం సీతారాం పల్లి కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు జిల్లా కలెక్టర్‌ను బొకే అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు.విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ... విద్యాలయంలో అన్ని మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు సరిగా ఉన్నాయా భోజనం నాణ్యత ఎలా ఉందని టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయా, వాటిలో రన్నింగ్ వాటర్ వస్తున్నదా,త్రాగునీటి సమస్య ఏమైనా ఉందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొక్కలు నాటి కేజీబీవీ ఆవరణలో నిర్మిస్తున్న పెండింగ్‌లో ఉన్న సంపు నిర్మాణ పనులను పరిశీలించి ఆరా తీశారు.సంపు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు.అనంతరం స్టోరేజ్ ని పరిశీలించి సరకుల నిల్వలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్టర్ లను పరిశీలించి రిజిస్టర్ లో ఉన్న నిల్వలను స్టోరేజీలో ఉన్న నిల్వల వివరాలను ఆరా తీసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. సందర్శించిన వారిలో ప్రిన్సిపల్ మంగమ్మ తహసిల్దార్ విజయ్ కుమార్,ప్రత్యేక అధికారి జ్యోతి,ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, సర్పంచ్ భానుశ్రీ,విద్యార్థులు,తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి వేళ చైనా మాంజా వాడితే కఠిన చర్యలు




**బెల్లంపల్లి 2టౌన్ ఎస్.ఐ.కిరణ్ కుమార్ హెచ్చరిక**

**బెల్లంపల్లి,జనవరి09(సూర్యరేఖ)** సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే ఉత్సాహంలో ప్రజలు,ముఖ్యంగా యువత నిర్లక్ష్యం వహించవద్దని బెల్లంపల్లి 2టౌన్ ఎస్.ఐ. కిరణ్ కుమార్ హెచ్చరించారు.నిషేధిత చైనా మాంజా (నైలాన్/సింథటిక్ దారం) వినియోగం వల్ల ప్రాణాపాయాలు చోటుచేసుకునే ప్రమాదం ఉన్నందున,అటువంటి దారాన్ని వాడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.చైనా మాంజా అత్యంత ప్రాణాంతకమైందని అది గొంతుకు లేదా శరీరానికి తగిలితే తీవ్ర గాయాలు,ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు.గతంలో చైనా మాంజా కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలను ఆయన గుర్తు చేశారు. అలాగే, పర్యావరణానికి మేలు చేసే పక్షులు ఈ నైలాన్ దారానికి చిక్కుకుని మరణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది మానవ జీవనంతో పాటు ప్రకృతికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తోందని పేర్కొన్నారు.పట్టణంలోని ఫ్యాన్సీ షాపులు,జనరల్ స్టోర్లలో నిషేధిత చైనా మాంజా విక్రయించినా నిల్వ ఉంచినా సంబంధిత వ్యాపారులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు ఏరకమైన దారం వాడుతున్నారో తప్పనిసరిగా గమనించాలని కోరారు.ఈ సందర్భంగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పట్టణంలోని పలు వీధుల్లో పర్యటిస్తూ ప్రజలకు,వ్యాపారులకు చైనా మాంజా వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు.

## ఘనంగా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ..

**ధన్వాడ,జనవరి09(సూర్యరేఖ)**పిఆర్టియు టీఎస్ ధన్వాడ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల మండల విద్యాధికారి గాయత్రి పిఆర్టియు మండల అధ్యక్షులు కిష్టయ్య, జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసులు,మహిళా అధ్యక్షులు గీతా,ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మన్న,సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర నాయుడు, సిఆర్పి వెంకటరాములు పిటిఐ సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ,పిఆర్టియు సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు తులసమ్మ, సంధ్యారాణి, స్వప్న,స్రవంతి శైలజ,అంబికా లక్ష్మి, మహేశ్వరి సుజాత ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.



## వడ్డెర ఓబన్న జయంతి వేడుకలను జయప్రదం చేద్దాం..



**కొల్చారం,జనవరి09(సూర్యరేఖ)**జనవరి 11వడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా మెదక్ కలెక్టరేట్లో నిర్వహించే జయంతి వేడుకల కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వడ్డెర కుల బాంధవులు అధిక మొత్తంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు దుర్గా సాయిలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.వడ్డెర కులస్తుల ఉనికిని వెలుగులోకి తెచ్చిన ఓపన్న జయంతిని ఘనంగా నిర్వహించడం వడ్డెర బంధువుల సమిష్టి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్చారం వడ్డెర సంఘం అధ్యక్షులు జర్పాటి రాజు,మెదక్ మండల అధ్యక్షులు సంపంగి రమేష్, రాష్ట్ర నాయకులు వల్లపు శ్రీనివాస్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దాంగుల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్ టియుసిలో చేరిన ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశావర్కర్లు..



**ఉప్పల్,జనవరి09(సూర్యరేఖ)** ఆశా వర్కర్ల యూనియన్,ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్ టియుసి)అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు,రాష్ట్ర అధ్యక్షురాలు మైముధ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఆశావర్కర్లతో సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆశలపై పని భారాన్ని తగ్గించాలని,పారితోషికం పెంచాలని ఎవరైనా అధికారులు ఆశలను పని వత్తిడి చేసి వేధింపులకు గురిచేస్తున్నట్లు మాదృష్టికి వస్తే వారి గురించిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న దాదాపు 65ఆశలు ఐఎన్ టియుసి యూనియన్ లో రాష్ట్ర అధ్యక్షులు సమక్షంలో చేరినట్లు రాష్ట్ర అధ్యక్షులురాలు తెలిపారు.మేడ్చల్ జిల్లా కమిటీ ఏర్పాటు చేసే వరకు కవితా ఐఎన్ టి యుసి ఆశవర్కర్లు సంఘానికి ప్రతినిధిగా ఉంటారాని సంఘం అధ్యక్షులు తెలిపారు.జిల్లాలో ఆశలకు ఎలాంటి సమస్యలు ఉన్నా కవితకు తెలపాలని, వాటిని జిల్లా,రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆశ వర్కర్లు రేణుక,జ్యోతి కళ్యాణి,స్వప్న మనీశా సుమా, పరమేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## లాలాగూడ రైల్వే డిగ్రీకళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబురాలు..

**విజేతలకు బహుమతి ప్రధానం చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుశీల్ తుకారం అంబేద్కర్**





**హైదరాబాద్,జనవరి09 (సూర్యరేఖ)** సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే డిగ్రీకళాశాల ఆధ్వర్యంలో కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సుశీల్ తుకారం అంబాద్కర్ బహుమతీ ప్రదానం చూస్తూ విజేతలను,కార్యక్రమం నిర్వహించిన తెలుగు విభాగం పున్న ధనలక్ష్మిను అభినందించారు.

**ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ...**

ముగ్గులు మన సంప్రదాయ కళలకు ప్రతీకలని, మహిళల సృజనాత్మకతను ప్రతిబింబించే గొప్ప వారసత్వమని అన్నారు.ఇటువంటి కార్యక్రమాలు సంస్కృతి పరిరక్షణకు తోడ్పడటంతో పాటు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.గోవింద్ (కెమిస్ట్రీ విభాగాధిపతి) ఫిజికల్ డైరెక్టర్ డా.డాక్టర్ దుట్టా శమంతకమణి, శ్రీదేవి(మ్యాథ్స్) జంషీద్,రేష్మ,సుచరిత రాణి,మౌనిక, సభా,దీక్ష,సాయినాథ్,రమాదేవి చంద్రకళ,సునీత,శ్వేతా,డా.సంధ్యా దాస్,దేవర్షి,తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇందిరానగర్ లో రూ.36 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్





**సిసి రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు..**

**ఉప్పల్,జనవరి09(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో డివిజన్లోని ఇందిరానగర్ కాలనీలో సుమారు రూ.36 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...సీసీ రోడ్ల నిర్మాణం అధికారుల పర్యవేక్షణలో జరగాలని, నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని సంక్రాంతి పండుగలోపు రోడ్ల నిర్మాణం పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ప్రజలకు సంక్రాంతి పండుగ వేళ ముగ్గులు వేసుకునే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ఏఈ రాజ్ కుమార్ ని కోరడం జరిగింది. ప్రజలు కట్టిన పన్నుల ద్వారా చేస్తున్న అభివృద్ధి పనులలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా సిసి రోడ్డు నిర్మాణం పూర్తయిన వెంటనే క్యూరింగ్ కూడా సమయానుసారం నిర్ణీత సమయం వరకు ఖచ్చితంగా చేపట్టాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో ఏ.ఈ.రాజ్ కుమార్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి కోకొండ జగన్,ఇందిరానగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ యాదవ్,కార్యదర్శి బాలకృష్ణగౌడ్, సభ్యులు మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షీటీమ్, మహిళా చట్టాలపై అవగాహన





**మంచిర్యాల,జనవరి09(సూర్యరేఖ)**మహిళలు,విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నస్పూర్‌లోని మార్టిన్ గ్రామర్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోక్సో చట్టం,ఈవ్ టీజింగ్ సైబర్ నేరాలు,మానవ అక్రమ రవాణా గుడ్ టచ్‌బ్యాడ్ టచ్,ట్రాఫిక్ నియమాలు టిసేఫ్ యాప్ షీ టీమ్ సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ...పోక్సో చట్టం ద్వారా18 సంవత్సరాల లోపు పిల్లలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించబడుతుందని పిల్లలపై నేరాలకు పాల్పడిన వారికి కఠినమైన శిక్షలు విధించబడతాయని తెలిపారు.ఈవ్ టీజింగ్‌కు గురైనప్పుడు భయపడకుండా వెంటనే డయల్ 100 లేదా షీటీమ్‌ను సంప్రదించాలని సూచించారు.అలాగే సామాజిక మాధ్యమాల్లో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు సంబంధించి హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని కూడా పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లా షీటీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ ఉషారాణి గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ,అపరిచితుల అనుచిత ప్రవర్తనను వెంటనే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం టి-సేఫ్ యాప్ వినియోగంపై వివరించారు.షీటీమ్ సేవల కోసం డయల్ 100తో పాటు రామగుండం షీటీమ్ వాట్సాప్ నంబర్ 6303923700,మంచిర్యాల షీటీమ్ నంబర్ 8712659385లను గుర్తుంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్,జిల్లా షీటీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ ఉషారాణి, పాఠశాల ప్రిన్సిపాల్ సభిహా సుల్తానా,షీటీమ్ సిబ్బంది మహిళా కానిస్టేబుల్ శ్రీలత,కానిస్టేబుల్ సతీష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి





**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల,జనవరి09(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా అన్ని రంగాలలో ఆత్మస్థైర్యంతో రాణించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం సిఎం కప్ క్రీడలు 2025లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐ.బి.చౌరస్తాలో డి.సి.పి.ఎ.భాస్కర్, ఎ.సి.పి. ప్రకాష్,జిల్లా యువజన క్రీడా సేవలశాఖ అధికారి హనుమంత రెడ్డి,ఇతర అధికారులు, క్రీడాకారులతో కలిసి టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ క్రీడల సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సిఎం కప్ 2025 2వ ఎడిషన్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం కలుగుతాయని,చేసే ప్రతి పనిలో ఏకాగ్రత పెరుగుతుందని,అన్ని రంగాలలో రాణించవచ్చని తెలిపారు.రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి విద్యా సంస్థలు కొంత సమయం ఆటలు క్రీడలకు కేటాయించాలని తెలిపారు సిఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ మండల, నియోజకవర్గ జిల్లా స్థాయిలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడా పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు..



**నిజాంపేట,జనవరి09(సూర్యరేఖ)**మండల వ్యాప్తంగా శుక్రవారం ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ముగ్గుల పోటీలు,భోగిమంటలు,పతంగుల ఎగురవేయడం సంప్రదాయ నృత్యాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలకు తొమ్మిది రోజులపాటు సెలవులు ప్రకటించినందున ముందస్తుగా సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ ఇలాంటి పండుగ వేడుకలు విద్యార్థులలో ఐక్యతను పెంపొందించి సంస్కృతిగా సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అరుణ,ఉపాధ్యాయులు రాజేందర్,శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా పారిశుధ్య పనులు..



**నిజాంపేట,జనవరి09(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం గ్రామంలో శుక్రవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో పారిశుధ్య పనులలో భాగంగా గ్రామంలోని మురికి కాల్వలను శుభ్రం చెయ్యడం,రోడ్లను ఊడ్చటమ్ తో పాటు డ్రైడే ఫ్రైడేలో భాగంగా ఇంటింటికి వెళ్ళి నీటి ట్యాంక్,లు మరియు నీటి తొట్టెలను పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీలసురేష్ బాబు,పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,అంగన్వాడీ టీచర్ గుగ్లోత్ స్వప్న,ఆశ వర్కర్ స్వప్న,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సరిపడా యూరియా నిల్వలు ఆందోళన వద్దు..

**ఏవో సోమలింగారెడ్డి**



**నిజాంపేట,జనవరి09(సూర్యరేఖ)** మండలంలోని రైతులకు యూరియా కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఏవో సోమలింగారెడ్డి తెలిపారు.నిజాంపేటలోని సబ్ మార్కెట్ యార్డులో గ్రామాల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ... మండలంలో సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని,రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు.రైతులు యూరియా కోసం తప్పకుండా ఆధార్ కార్డు,పట్టా పాస్ బుక్ జిరాక్స్ అందించాలని,రైతులు పంట పొలాలకు యూరియా మోతాదులో చల్లుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత,మౌనిక,రమ్య,హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్,కానిస్టేబుల్ అశోక్,హరీష్,తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న పారిశుద్ధ పనులు..



**నిజాంపేట,జనవరి07(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని 10వ వార్డులో శుక్రవారం పారిశుధ్య పనులు చేపట్టారు. డ్రైనేజీల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను కార్మికులతో తొలగింపజేశారు.ఈ సందర్భంగా వార్డు సభ్యుడు పంపరి నగేష్ మాట్లాడుతూ...ప్రజలు తడి,పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని కోరారు.ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మావురం రాజు,గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులు మహిళల సృజనాత్మకతను ప్రతిబింబించే గొప్ప వారసత్వం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**






**ఉప్పల్,జనవరి09(సూర్యరేఖ)**హాబ్సిగూడ గవర్నమెంట్ హైస్కూల్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాలేరు జై నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీ బహుమతుల ప్రదాన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.బుగ్గల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతుల ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముగ్గులు మన సంప్రదాయ కళలకు ప్రతీకలని,మహిళల సృజనాత్మకతను ప్రతిబింబించే గొప్ప వారసత్వమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సంస్కృతి పరిరక్షణకు తోడ్పడటంతో పాటు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు.మహిళలు కళా-సంస్కృతి రంగాల్లో ముందుండాలని ఆకాంక్షిస్తూ,భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,సిహెచ్ లక్ష్మీనారాయణ,యాదగిరి, ప్రదీప్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,సుగుణ,వీరేందర్, సోమిరెడ్డి, లక్ష్మి,రెహమాన్ నాని నలినీరెడ్డి,పవన్ స్థానిక ప్రజాప్రతినిధులు మహిళలు,యువత,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చైనా మాంజా వాడితే జైలు శిక్షే

**పక్షులు,మనుషులకు ఉరితాడుగా మారిన చైనా మాంజా..**

**చైనా మాంజా నిషేధంపై జనచైతన్యం...**

**రాజేంద్రనగర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ తుల శ్రీనివాస్**





**రాజేంద్రనగర్,జనవరి09(సూర్యరేఖ)** పక్షులకు మనుషులకు ఉరితాడుగా మారుతున్న సింథటిక్ నైలాన్ గ్లాస్ కోటెడ్ చైనా మాంజా నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి ప్రజలు తమతో సహకరించాలని రాజేంద్రనగర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ తుల శ్రీనివాస్ కోరారు.నూలు దారం కాకుండా సింథటిక్ గ్లాస్ కోటెడ్ దారాన్ని అమ్మిన వారికి జైలు శిక్ష తప్పదని ఏసిపి హెచ్చరించారు.ఈ ప్రమాదకరమైన మాంజాను వాడిన వారిపై కూడా చట్టపరమైన కేసులు తప్పవని స్పష్టం చేశారు.జర్నలిస్టులు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో హైదర్ గూడ డివిజన్ పెద్ద తాళ్లకుంట పార్కులో చైనా మాంజా నిషేధంపై ఏర్పాటు అయిన జన చైతన్య కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా అటవీశాఖ రూపొందించిన పోస్టర్లను విడుదల చేసి స్థానికులకు పంపిణీ చేశారు.చైనా మాంజా అమ్మిన వాడిన వెంటనే తమకు సమాచారం అందించాలని ఏసీబీ కోరారు.చైనా మాంజా వల్ల పక్షులు వాహనదారులు తీవ్రంగా గాయపడి ప్రాణాలు సైతం కోల్పోయిన ఘటనల ఉన్నాయన్నారు.చైనా మాంజా విక్రయం, వినియోగంపై రాజేంద్రనగర్ వ్యాప్తంగా పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు ప్రత్యేక నిఘా ఉంచి రౌండ్స్ నిర్వహిస్తాయని స్పష్టం చేశారు.కావునా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవం విషాదం కాకుండా చూసుకోవాలన్నారు.చైనా మాంజా విక్రయం తయారీపై పూర్తిగా నిషేధం ఉందని ఏసీపీ శ్రీనివాస్ గుర్తు చేశారు. చైనీస్ మాంజాలో ప్లాస్టిక్,ఇతర సింథటిక్ పదార్థాలు, గాజు పెంకులు మిశ్రమాలు ఉండడం వల్ల పిల్లల వేళ్లు తెగిపోతాయని,రోడ్డపై వాహనదారులకు ఈ మాంజా తగిలితే గొంతులు తెగిపోతాయని ఏసీపీ వివరించారు.కాబట్టి ప్రతి ఒక్కరు నూలు దారాలను ఉపయోగించి పతంగులు ఎగురవేయాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు చైనా మాంజాలను వాడొద్దని తెలిపాలని సూచించారు.ఈ సందర్భంగా ఏసీపి చైనా మాంజా నిషేధం అమలుకు సహకరిస్తామని స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్థానిక రాజకీయ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చైనా మంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు





**చైనా మంజా విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు..**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల,జనవరి09(సూర్యరేఖ)**సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల జోన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో చైనా మంజా అమ్మకాలపై శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల ప్రాణభద్రతను కాపాడే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు చైనా మంజా అమ్మకాలు నిల్వలు రవాణాపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చైనా మంజా వల్ల ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు చిన్నారులు మరియు పక్షులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని,

గతంలో పలువురు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో,ముందస్తు చర్యలలో భాగంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక బృందాలతో మార్కెట్లు దుకాణాలు గోదాములు, రోడ్లపై విస్తృత తనిఖీలు చేపట్టారు. చైనా మంజా తయారీ అమ్మకం నిల్వ వినియోగం పూర్తిగా నిషేధించబడినవని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయించినా లేదా వినియోగించినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి చైనా మంజాను వినియోగించకుండా ఉండాలని,తమ పిల్లలను కూడా దాని నుంచి దూరంగా ఉంచాలని



సూచించారు.ఎక్కడైనా చైనా మంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ తనిఖీలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిరంతరం కొనసాగుతాయని,ప్రజల సహకారంతోనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని పోలీసులు స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ నాయకుడు బోగి సాయికిరణ్ విద్యార్థులకు గాలిపటాల పంపిణీ..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి09(సూర్యరేఖ)** తెలంగాణలో ప్రజలు సంక్రాంతి సంబరాలు సంస్కృతీ,సాంప్రదాయలతో ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని,ప్రజలకు సంక్రాతి శుభాకాంక్షలు తెలుపుతున్నామని లంగర్ హౌజ్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు బోగి సాయికిరణ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా లంగర్ హౌజ్ డివిజన్ యందలి ప్రభుత్వ అంబేద్కర్ పాఠశాలలో డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బోగి సాయికిరణ్ చేతుల మీదుగా గాలిపటాల పంపిణీ జరిపారు.ఈ సందర్భంగా బోగి సాయికిరణ్ మాట్లాడుతూ...ప్రతి ఏటా సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ప్రత్యక్షంగా ప్రభూత్వం,పరోక్షంగా నాయకులము ప్రతి ఏటా సంస్కృతీ,సాంప్రదాయలు ఉట్టి పడేలా గాలిపటాల పంపిణీ పోటీలను నిర్వహించి ప్రజలను ఉత్తేజ పరిచేవాళ్ళమని గుర్తు చేశారు.భారత దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ 6గ్యారంటీల పేరుతో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని,ఇది రేవంత్ అన్న ప్రజా ప్రభుత్వమని సాయికిరణ్ పేర్కొన్నారు.

## గ్రామంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు..విలేజ్ లెవెల్ పిల్లల ప్రొడక్షన్ కమిటీ ఏర్పాటు



**నిజాంపేట,జనవరి9(సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ నాతి అంజమ్మ అధ్యక్షతన గ్రామస్థాయి చిల్డ్రన్ ప్రొడక్షన్ కమిటీని 20మందితో ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామంలో 18సంవత్సరాలు ఉన్న ఆడపిల్లకు ఇరవై ఒక్క సంవత్సరాలు నిండని అబ్బాయిలకు పెళ్లి చేయడం నేరమని అన్నారు.6 సం14 సంవత్సరాలు వయస్సు గల పిల్లలందరూ పాఠశాలలలోనే ఉండాలి బడి బయట లేకుండా చూడాలని తెలిపారు.అక్రమ దత్తత కాకుండా చట్టపరంగా పిల్లలను దత్తత తీసుకోవాలని అన్నారు.18 సంవత్సరాల లోపు పెళ్లిళ్లు చేసినట్లయితే శారీరకంగా మానసికంగా ఎదుగుదల ఉండదు కాబట్టి పుట్టబోయే పిల్లలు లోపాలతో పుట్టే అవకాశం ఉంటుంది.ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.అనంతరం సర్పంచ్ వార్డు సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మమత,వార్డు సభ్యులు శ్రీకాంత్,రహీమ్,శానామాద్ ప్రధానోపాధ్యాయులు సత్యంరెడ్డి,సాగరిక ఉపాధ్యాయులు సంజీవ్, అంగన్వాడి టీచర్లు మంజుల,గోదావరి,పద్మ, హేమలత,ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడలో సామూహిక సీమంతాలు అక్షరాభ్యాసం..





**నిజాంపేట,జనవరి09 (సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిసి సూపర్వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు,ఐదు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం,ఉపసర్పంచ్ ఆకుల మహేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు,శ్రీమంతాలు చిన్న పిల్లలకి అక్షరాభ్యాసం అన్న ప్రసన్న కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులు పరిశీలించారు. విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మంజీర విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు










**పండుగ వెనుక పరమార్థాన్ని తెలియజేసిన ఉపాధ్యాయులు..**

**రామాయంపేట జనవరి09(సూర్యరేఖ)**స్థానిక మంజీర విద్యాలయంలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి,పండుగల వెనుక ఉన్న తాత్త్వికతను అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగవల్లుల పోటీల్లో పాల్గొని చక్కని ముగ్గులు వేసి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. చిన్నారులకు భోగిపళ్ళు పోసి పెద్దలు ఆశీర్వదించగా, భోగిమంటలు వెలిగించి చెడును తొలగించి మేలును ఆహ్వానించే సంప్రదాయాన్ని ప్రతిబింబించారు. పతంగులు ఎగురవేయడం సంప్రదాయ నృత్యాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో మారుమోగింది. జయంత్ హరిప్రీత్ నితీష్ ప్రణీత్, కార్తికేయలు హరిదాసులుగా, గంగిరెద్దు వేషధారణలో హాజరై విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నారు. కొంతమంది విద్యార్థినులు గోదాదేవి వేషధారణలో చక్కని నృత్యాలు ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు వాసవి మాట్లాడుతూ. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. "సంక్రాంతి అంటే మిక్కిలి క్రాంతిమన జీవితాల్లో కొత్త వెలుగును నింపే పండుగ. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే మకర సంక్రమణంతో ఉత్తరాయణం ప్రారంభమవుతుంది. అందుకే ఈ పండుగను మూడు రోజుల పాటు జరుపుకుంటాం"అని వివరించారు. భోగి రోజు పాత వాటిని విడిచిపెట్టి నూతన జీవితానికి నాంది పలకడం,చిన్నారులకు భోగిపళ్ళు పోసి సూర్య భగవానుని అనుగ్రహం కోరుకోవడం, సంక్రాంతి రోజున పాలు పొంగించి ఇంటి ముందు ముగ్గులు వేసి శుభాన్ని ఆహ్వానించడం, కనుమనాడు పశువులను పూజించి వ్యవసాయానికి గౌరవం ఇవ్వడం వంటి సంప్రదాయాలను సవివరంగా తెలియజేశారు. అదేవిధంగా శరీరానికి శక్తినిచ్చే నువ్వుల ఉండలు అరిసెలు వంటి పిండి వంటల ప్రాధాన్యతను హరిదాసులు,జంగమవార్లు ఆశీర్వదిస్తూ ప్రతి ఇంటికి వెళ్లే సంప్రదాయాన్ని కూడా వివరించారు. సంక్రాంతి పండుగ వ్యవసాయ ఆధారిత భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి ఉపాధ్యాయులు వాసవి,మౌనిక, మీనా శ్రీశైలం సంధ్య సుస్మిత శ్రీనితతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత,ప్రమాదాల నివారణపై అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలి






**ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు..**

**వి.సి.సజ్జనార్.**

**నాంపల్లి,హైదరాబాద్,జనవరి09(సూర్యరేఖ)** నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రోడ్డు భద్రతపై ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జోయల్ డేవిస్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రియాంక అలా అలాగే రవాణాశాఖ ఉపకమిషనర్ రమేష్,లతో కలసి హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సి.వి సజ్జనార్ పాల్గొని,మాట్లాడుతూ..రోడ్డు భద్రత అనేది కేవలం ఒక విభాగం బాధ్యత కాదని,అన్ని శాఖలు సమన్వయంతో కలసి పని చేసినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. నగరంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి తక్షణమే వాటిని సరిదిద్దడం చేపట్టాలని అనుబంధ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆధునిక బారికేడింగ్,డివైడర్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం ముఖ్యమని అన్నారు. నగరంలో పాఠశాలలు,కళాశాలల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని పాదచారుల భద్రతపై రోడ్లపై జీబ్రా క్రాసింగ్లను ఏర్పాటు చేయ్యాలని,పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నగరంలోని పనిచేయని స్ట్రీట్ లైట్స్ నిరంతరం వెలిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని లైటింగ్ వ్యవస్థ ప్రమాదాల నివారణలో ముఖ్యభాగమని అన్నారు. నగరంలో రోడ్లతో పాటు,స్ట్రీట్ లైట్లు,రోడ్ల మరమ్మత్తుల అంశాలకు సంబంధించి చేపట్టిన పనులపై జీహెచ్ఎంసీ అధికారులు వివరించారు. నగరవ్యాప్తంగా 4,585 జీబ్రా క్రాసింగ్లు,4,047 ట్రాన్స్వర్స్ బార్ మార్కింగ్లు ఏర్పాటు చేయడం,వేగ పరిమితులు,యూ-టర్న్ సూచికలతో కూడిన 3,335 సైన్ బోర్డులను నగరంలో ఇప్పటికే అమర్చడం జరిగిందని తెలిపారు.

**-ఫుట్‌పాత్,ల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి..**

నగరంలో 212 కి.మీ పొడవునా ఫుట్‌పాత్,ల మరమ్మతులు చేపట్టడం జరిగిందని,ఫుట్‌పాత్ల ఆక్రమణల కఠిన చర్యలు తీసుకోవాలని మంజూరైన 23ఫుట్ ఓవర్ బ్రిడ్జిలలో 15 ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. నగరంలో పాదచారులకు ఇబ్బంది కలగకుండా ఫుట్‌పాత్లపై ఉన్న ఆక్రమణలను ట్రాఫిక్ విభాగం ఎప్పటికప్పుడు తొలగిస్తుందని కమిషనర్ తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో గుర్తించిన 45 బ్లాక్ స్పాట్లలో 42 ప్రాంతాలను ఇప్పటికే సరిదిద్దినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ జోన్ ప్రాంతీయ రవాణా అధికారి పురుషోత్తం రెడ్డి ఆర్టీసీ ఆర్.ఏం సుధా పరిమళ యునిసెఫ్ ఆర్అండ్బీ టీజీఎస్ఆర్టీసీ ఎన్హెచ్ఏఐ, మోర్త్ ప్రతినిధులు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

# జిల్లాలో 20మంది కారుణ్య నియామకాలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల,జనవరి09(సూర్యరేఖ)** జిల్లాలో 20 మంది యువతను కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగాలలో నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తూ ఆకస్మాత్తుగా మరణించిన వారి కుటుంబ పోషణ నిమిత్తం ఆయా కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని,ఈ క్రమంలో 20మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో దొంగల హల్చల్..



**కామారెడ్డి,జనవరి09(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో దొంగలు హల్చల్ చేశారు. ఏకంగా ఐదు దుకాణాల్లో షట్టర్ తాళాలు పగలగొట్టి చోరీ చేశారు. గురువారం అర్ధరాత్రి వేళలో దుకాణాలకు షట్టర్ తాళాలను పగలగొట్టి అందులోకి చొరబడి సుమారు రూ.5లక్షల నగదుతో పాటు విలువైన సామాగ్రిని దోచుకెళ్లారు దుకాణాల యజమానులతో పాటు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి...కామారెడ్డి పట్టణంలో గురువారం అర్ధరాత్రి తర్వాత గుర్తు తెలియని దుండగులు ఐదు దుకాణాలలో చోరీకి పాల్పడ్డారు. పట్టణంలోని భగత్ సింగ్ నగర్ జిరాక్స్ షాప్ ఆన్లైన్ . బ్యాంగిల్ స్టోర్తో తోపాటు కొత్త బస్టాండు ప్రియా డీలక్స్ రోడ్డులో రెండు మొబైల్ దుకాణాల షట్టర్ పగలగొట్టి భారీగా నగదు వస్తువులను ఎత్తుకెళ్లారు. దుకాణాలలో సుమారు రూ.5 లక్షల వరకు నగదు వివిధ వస్తువులు ఎత్తుకెళ్లారు శుక్రవారం ఉదయం ఎప్పటిలాగే బాధిత షాపుల యజమానులు దుకాణానికి వెళ్లగా షట్టర్ పగలగొట్టి ఉండడంతో బాధిత దుకాణాల యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేశారు దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు

## లంగర్ హౌస్ లో బిజెపి మహిళ మోర్చ ఆధ్వర్యంలో 11న ముగ్గుల పోటీలు.




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి09(సూర్యరేఖ)** సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకొని ప్రసిద్ధ సంఘం రామాలయం గ్రౌండ్ లో భారతీయ జనతా పార్టీ లంగర్ హౌస్ డివిజన్ మహిళ మోర్చ ఆధ్వర్యంలో జనవరి11వ తేదీ ఉదయం 11గంటలకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరుగుతుందని లంగర్ హౌస్ డివిజన్ మహిళ మోర్చ అధ్యక్షురాలు కేంసారం సరళ తెలిపారు. ఈ సందర్భంగా కేంసారం సరళ మాట్లాడుతూ. దేశ,సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకొంటూ భావితరాలకు చరిత్రలో గుర్తుండేలా సంప్రదాయబధంగా పండుగల వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ముగ్గుల పోటీలలో పాల్గొని విజేతలుగా నిలచిన వారికీ మొదటి,రెండవ,మూడవ ప్రైజ్ లు ఉంటాయి,వారితో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకి సర్ప్రైజ్ గిఫ్ట్ ఉంటుందని అన్నారు. పరిసర ప్రాంత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరుకుంటున్నామని కేంసారం సరళ అన్నారు.

## హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పర్యవేక్షించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జనవరి09(సూర్యరేఖ)** నాచారం హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. చెరువులో విపరీతంగా గుర్రపు డెక్క పెరిగి ఉండటంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్రపు డెక్క పూర్తిగా తొలగించే వరకు బిల్లులు రాయవద్దని,తక్షణమే తొలగింపు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దోమల కారణంగా హెచ్ఎంటినగర్,ఇంద్రానగర్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజారోగ్య పరిరక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే చెరువు కట్టపైకి వెళ్లేందుకు ఒకే ఒక్క దారి ఉంచి మిగిలిన అన్ని మార్గాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానందం,ఇరిగేషన్ ఈఈ. రామకృష్ణ ఏఈ. ఆంజనేయులు ఇంజనీరింగ్ డిఈ. ఉమామహేశ్వరి,వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్, హెచ్ఎంటినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నాచారం డివిజన్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామసభ సాక్షిగా మద్యపానానికి తాళం

**ఆర్ వెంకటాపూర్‌లో ఏకగ్రీవ చారిత్రాత్మక తీర్మానాలు..**

**రామాయంపేట,జనవరి09(సూర్యరేఖ)** రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో నేడు నిర్వహించిన గ్రామసభ గ్రామాభివృద్ధి దిశగా కీలక మలుపు తిరిగింది.ఈ గ్రామసభలో మద్యపాన నిషేధాన్ని గ్రామ సర్పంచ్ ఉమాసంజీవరెడ్డి.ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు కలిసి మద్యపానాన్ని నిషేధించడానికి చర్యలు చేపడుతున్నారు.ఏకగ్రీవంగా ఆమోదిస్తూ చారిత్రాత్మక తీర్మానం చేశారు.గ్రామంలో సామాజిక శాంతి,ప్రజారోగ్యం,యువత భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామసభ స్పష్టం చేసింది.గ్రామ పరిధిలో ఎవరైనా మద్యం అమ్మినట్లయితే రూ.1లక్ష జరిమానా విధించనున్నారు.అక్రమ మద్యం విక్రయాన్ని చూసి పట్టించిన వారికి రూ.10,000 పారితోషకం అందజేస్తామని గ్రామసభ తీర్మానించింది.ఈ నిర్ణయం గ్రామస్థులలో బాధ్యతాయుత భాగస్వామ్యాన్ని పెంపొందిస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అదేవిధంగా ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలపై కూడా కఠిన నిషేధం విధించారు.దేవాలయాలు,ప్రభుత్వ





పాఠశాలల పరిసరాలు సహా ప్రజాప్రదేశాల్లో కేకులు కట్ చేయడం,మద్యం సేవించి డాన్సులు చేయడం,శబ్ద కాలుష్యానికి దారితీసే కార్యక్రమాలు పూర్తిగా నిషేధం అని గ్రామసభ స్పష్టంగా పేర్కొంది.ఎవరికీ ఏ విధమైన హాని కలగకుండా గ్రామంలో క్రమశిక్షణ పాటించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఇక గ్రామాన్ని కొంతకాలంగా వేధిస్తున్న కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని కూడా గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సంబంధితశాఖల సహకారంతో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.ఈ గ్రామసభలో తీసుకున్న అన్ని తీర్మానాలు ఫిబ్రవరి1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. గ్రామసభ సాక్షిగా తీసుకున్న ఈ నిర్ణయాలు ఆర్ వెంకటాపూర్‌ను ఒక శాంతియుత, క్రమబద్ధమైన,అభివృద్ధి దిశలో నడిచే గ్రామంగా తీర్చిదిద్దే దిశగా ముందడుగుగా గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు యువకులు సహా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్మానాలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఆర్ వెంకటాపూర్ గ్రామసభ తీసుకున్న ఈ నిర్ణయాలు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు. మద్యపానానికి మంగళం అభివృద్ధికి ఆహ్వానం పలికిన ఆర్ వెంకటాపూర్.!

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే ప్రధాన అంశం





**మెదక్ ఆర్డీఓ రమాదేవి**

**రామాయంపేట,జనవరి09(సూర్యరేఖ)** శుక్రవారం రామాయంపేట కస్తూరిబాగాంధీ విద్యాలయాన్ని ఆర్డిఓ రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కస్తూరిబా గాంధీ విద్యాలయాలను సంక్రాంతి సెలవుల వారం రోజులలో క్లీన్ అండ్ గ్రీన్ పరిశుభ్రంగా ఉంచేందుకు చేపట్టాల్సిన చర్యలు, మెరుగైన వసతులు కల్పించడానికి తదితర అంశాలపై పరిశీలించడం జరిగిందని అన్ని అంశాలను పరిగణనకు తీసుకొని నివేదికలు అందజేయడం జరుగుతుందన్నారు,ముఖ్యంగా కేజీబీవీలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలని మరుగుదొడ్లు కిచెన్ షెడ్ స్టోర్ రూమ్,తరగతి గదులు పరిశుభ్రంగా ఉందేందుకు పటిష్ట కార్యచరణ చేపడుతున్నట్లు వివరించారు.ప్రస్తుతం ఉన్న వసతులు ఇంకా మెరుగైన వసతులు వీటిపై ప్రత్యేక అధికారుల ద్వారా ప్రణాళిక తయారు చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబాగాంధీ విద్యాలయం ప్రిన్సిపల్స్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు





**చైనా మంజా విక్రయిస్తే కఠిన చట్టపరమైన చర్యలు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**బెల్లంపల్లి,జనవరి09(సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్లలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో చైనా మంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు చేపట్టారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా చైనా మంజా తయారీ నిల్వ రవాణా మరియు విక్రయాలపై పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. చైనా మంజా వల్ల ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు మరియు పక్షులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నాయని గతంలో పలు ప్రమాద ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా మార్కెట్లు,దుకాణాలు గోదాములు ప్రధాన రహదారులపై ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించారు.చైనా మంజా తయారీ,అమ్మకం, నిల్వ వినియోగం పూర్తిగా నిషేధించబడినదని పోలీసులు స్పష్టం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయించినా లేదా వినియోగించినా సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి చైనా మంజాను వినియోగించకుండా ఉండాలని,తమ పిల్లలను కూడా దాని నుంచి దూరంగా ఉంచాలని సూచించారు.ఎక్కడైనా చైనా మంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సమీప పోలీస్




స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని,ప్రజల సహకారంతోనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐలు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎం చోరీకి పాల్పడుతున్న ఐదుగురి అరెస్టు..

**సిపి సాయి చైతన్య**



**కామారెడ్డి,జనవరి09(సూర్యరేఖ** నిజామాబాద్ లో ఏటీఎం చోరీలకు పాల్పడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ కమిషనర్ సాయిచైతన్య తెలిపారు.శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.హర్యానా,మహారాష్ట్రకు చెందిన అబ్దుల్లా ఖాన్,మహమ్మద్ అమీర్ అన్సారి, వజిత్ ఖాన్,మహమ్మద్ అజిత్ షాబుద్దీన్,లను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.నిజామాబాద్ జాక్రాన్ పల్లి లో ఏటీఎం దొంగతనాలకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. వాహనాలు తనిఖీ చేస్తున్న వారిని పట్టుకున్నామని సిపి సాయిచైతన్య తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**ఏఈ ఎండి అబ్దుల్ రఫీ**

**ఖమ్మం,జనవరి09 (సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాల్లో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఎండి అబ్దుల్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు.పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ పరిధిలో 11కేవీ పోలీస్‌స్టేషన్ ఫీడర్ చెట్ల కొమ్మలను తొలగించే క్రమంలో పెద్దకోరుకొండి చెన్నూరు పోచారం లింగాల వెన్నవెల్లి, చిన్నకోరుకొండి మర్లపాడు తెలగారం తాళ్లూరు, టి.వెంకటాపురం యెర్రబోయినపల్లి గ్రామాలకు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.ఉదయశీ 9:00 గంటల నుండి 01:00 గంటల వరకు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం..



**ఖమ్మం,జనవరి09(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలో చంద్రుపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కాటశీనేని విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం 11వ తారీకు ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది.హైదరాబాద్ వైద్య నిపుణులు కాటశీనేని వంశి మాట్లాడుతూ...బసవతారక (క్యాన్సర్) ఆస్పటల్ వైద్య నిపుణులు,ఉస్మానియా ఆస్పటల్ వైద్య నిపుణులు, మహిళలకు ప్రత్యేక శిబిరం కాటశీనేని ముత్తయ్య ద్రౌపతిలా జ్ఞాపకార్థం మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది.ఈ శిబిరంలో మహిళలకు ప్రత్యేక శాస్త్ర చికిత్స మరియు క్యాన్సర్ సంబంధిత వ్యాధుల పట్ల ప్రత్యేక విభాగంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని,వారికి ఆరోగ్యరీత్యా శాస్త్ర చికిత్సనిమిత్తం సంబంధిత ఆస్పటల్ కు ఉచితంగా సిఫారసు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కాటశీనేని వెంకటేశ్వర్రావు,కాటశీనేని రవి మీడియాకు తెలియజేశారు.

## ప్రతిభను ప్రోత్సహించేందుకు బహుమతి ప్రదానం..

**భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు**



**చెన్నూర్,జనవరి 09 (సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలోని 5వ వార్డులో గల (కొత్తగూడెం) ఎంపీపీఎస్ పాఠశాలలో రంగోలి కార్యక్రమం నిర్వహించారు. రంగోలి వేడుకల్లో భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు పాల్గొని పిల్లలకి బహుమతులు అందజేయడం జరిగింది.అదే విధంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 3వార్డ్ మెంబర్ సంధ్య,4వ వార్డు మెంబెర్ పూసాల కిరణ్యబాబు,మాజీ వార్డు మెంబర్ సరస్వతి కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో మున్సిపల్ పనులపై ప్రజాగ్రహం

**సమస్యలు పక్కనపెట్టి 'చూపుడు' పనులా.?**
**రోడ్డెక్కిన ఆరో వార్డు ప్రజలు..**



**రామయంపేట,జనవరి09(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో చేపడుతున్న సీసీ రోడ్డు పనులు ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్నాయి.వార్డులో ఏళ్లుగా పేరుకుపోయిన మౌలిక వసతుల సమస్యలను పక్కనపెట్టి, నామమాత్రపు పనులతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందని కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వార్డులో డ్రైనేజీ, తాగునీటి సరఫరా,వీధి దీపాల వంటి కీలక సమస్యలు పరిష్కారం కాని పరిస్థితిలో,ముందస్తు ప్రణాళిక లేకుండా సీసీ రోడ్డు పనులు చేపట్టడంపై స్థానికులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు."ముందు మురుగు కాలువలు సరిచేయాలిడఆ తర్వాతే రోడ్డు వేయాలి"అని చెప్పినా,అధికార యంత్రాంగం వినిపించుకోకపోవడం ఆగ్రహానికి దారితీసిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పనుల నాణ్యతపైనా తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రమాణాలకు విరుద్ధంగా పనులు సాగుతున్నాయని,అవసరమైన మందం లేకుండా కాంక్రీట్ వేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ క్రమంలో కాలనీవాసులు రోడ్డుపైకి వచ్చి మున్సిపల్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా యంత్రాంగం వ్యవహరిస్తోందని ఇదే తీరైతే పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

**"ప్రజాధనంతో జరిగే పనులు ప్రజల కోసమే ఉండాలి**

కాంట్రాక్టర్ల లాభాల కోసమైతే కాదు"అంటూ స్థానికులు ఘాటుగా స్పందించారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయికి వచ్చి వాస్తవ పరిస్థితిని పరిశీలించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.లేనిపక్షంలో నిరసనలు మరింత ఉధృతం చేస్తామని,ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరికలు చేస్తున్నారు. రామాయంపేట మున్సిపల్‌లో అభివృద్ధి పేరుతో సాగుతున్న పనుల నాణ్యత,పారదర్శకతపై ఈ ఘటన మరోసారి పెద్ద ప్రశ్నార్థకంగా మారింది.

# పక్షులు,మనుషులకు.. చైనా మాంజా కనిపించని 'ఉరి'తాడే







**రాజేంద్రనగర్ ఏసిపి తుల శ్రీనివాస్**
**అమ్మితే జైలు శిక్ష..వాడిన వారిపై కేసుల నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరిక..**
**చైనా మాంజా నిషేధంపై జనచైతన్యం...**

**రాజేంద్రనగర్,జనవరి09(సూర్యరేఖ)**పక్షులకు మనుషులకు ఉరితాడుగా మారుతున్న సింథటిక్ నైలాన్ గ్లాస్ కోటెడ్ చైనా మాంజా నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి ప్రజలు తమతో సహకరించాలని రాజేంద్రనగర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ తుల శ్రీనివాస్ కోరారు. చైనా మాంజా కనిపించని ఖడ్గంలా ప్రాణాలను హరిస్తుందని గ్రహించాలని ఆయన ప్రజలకు సూచించారు.శుక్రవారం హైదర్ గూడ డివిజన్ పెద్ద తాళ్లకుంట పార్కులో సామాజిక కర్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ మ్యాధం మధుసూదన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర అటవీశాఖ విడుదల చేసిన చైనా మాంజాపై నిషేధ ఆంక్షలు, వాడకం వల్ల జరుగుతున్న అనార్థాలను కళ్లకు కట్టె పోస్టర్ల పంపిణీ, అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏసిపి తుల శ్రీనివాస్ పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చిన స్థానికులు,వాకర్స్ కు పోస్టర్లను అందించారు.ఈ సందర్భంగా ఆయన పోస్టర్ అందుకున్న ప్రతి ఒక్కరూ పది మందికి చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాలను వివరించి,వారిలో చైతన్యం తీసుకురావాలని కోరారు.చైనా మాంజాను పూర్తిస్థాయిలో అరికట్టడానికి పోలీస్ శాఖ చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు సహకరించాలని కోరారు.నూలు దారం కాకుండా సింథటిక్ గ్లాస్ కోటెడ్ దారాన్ని అమ్మిన వారికి జైలు శిక్ష తప్పదని ఏసిపి హెచ్చరించారు.ఈ ప్రమాదకరమైన మాంజాను వాడిన వారిపై కూడా చట్టపరమైన కేసులు తప్పవని స్పష్టం చేశారు.ఈ ప్రమాదకరమైన మాంజాను వాడిన వారి పై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థలు చైనా మాంజాను నిరోధించడానికి ఒక్కటి కావడం ఒక మంచి చైతన్య ఉద్యమంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.చైనా మాంజా అమ్మిన వాడిన వెంటనే తమకు సమాచారం అందించాలని ఏసీబీ కోరారు.చైనా మాంజా వల్ల పక్షులు వాహనదారులు తీవ్రంగా గాయపడి ప్రాణాలు సైతం కోల్పోయిన ఘటనల ఉన్నాయన్నారు.చైనా మాంజా విక్రయం, వినియోగంపై రాజేంద్రనగర్ వ్యాప్తంగా పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు ప్రత్యేక నిఘా ఉంచి రౌండ్స్ నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. కావునా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవం విషాదం కాకుండా చూసుకోవాలన్నారు. చైనా మాంజా విక్రయం తయారీపై పూర్తిగా నిషేధం ఉందని ఏసీపీ శ్రీనివాస్ గుర్తు చేశారు.చైనీస్ మాంజాలో ప్లాస్టిక్,ఇతర సింథటిక్ పదార్థాలు,గాజు పెంకులు మిశ్రమాలు ఉండడం వల్ల పిల్లల వేళు తెగిపోతాయని,రోడ్డపై వాహనదారులకు ఈ మాంజా తగిలితే గొంతులు తెగిపోతాయని ఏసీపీ వివరించారు.కాబట్టి ప్రతి ఒక్కరు నూలు దారాలను ఉపయోగించి పతంగులు ఎగురవేయాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు చైనా మాంజాలను వాడొద్దని తెలిపాలని సూచించారు.ఈ సందర్భంగా ఏసీపి చైనా మాంజా నిషేధం అమలుకు సహకరిస్తామని స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు అప్పారెడ్డి గూడెం భీమయ్య,పగిడిమర్రి సూర్యనారాయణ,బాల సుబ్రమణ్యం,శ్రీకాంత్,నగేష్,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్థానిక రాజకీయ,పుర ప్రముఖులు కొలన్ సుభాష్ రెడ్డి,మ్యాధం రామేశ్వర్ రావు, మోంద్ర కొమురయ్య,బొక్క బాల్ రెడ్డి,సాబాద విజయ్ కుమార్, భాస్కర్ గౌడ్,కాడెం సుదాకర్, తదితరులు పాల్గొన్నారు

# భద్రతా అంశాలపై విద్యార్థులకు అవగాహన



**చెన్నూర్,జనవరి09(సూర్యరేఖ)**సంక్రాంతి సెలవుల సందర్భంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని భీమారం ఎస్.ఐ.శ్వేత అన్నారు. కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినులతో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు సైబర్ మోసాలు,ఓటీపీ మోసాలు,ఏపీకే ఫైళ్ల వల్ల కలిగే ప్రమాదాలు,సామాజిక మాధ్యమాల ప్రభావం, పిల్లలపై వేధింపులు,ఆత్మహత్య ఆలోచనలు అలాగే విద్య ప్రాధాన్యత వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో వచ్చే తెలియని లింకులు డౌన్‌లోడ్ చేయవద్దని,ఎవరికీ ఓటీపీ వివరాలు ఇవ్వకూడదని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పోలీస్ సిబ్బంది సమ్మయ్య ప్రవంతి,హోంగార్డు సంతోష్, మరియు విద్యార్థినిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళ సంఘం ఆద్వర్యంలో 11న ముగ్గుల పోటీలు..




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి09 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజక వర్గం పరిధి యందలి కార్వాన్ ప్రాంతంలోని హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళ సంఘం ఆద్వర్యంలో హనుమాన్ స్ట్రీట్ ప్రాంతంలోగల బ్రహ్మంగారి దేవాలయం ప్రాంగణంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పండుగ విశిష్టతను చాటిచెప్పే విధంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.గం.నుండి 12.గం. సమయంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించడం జరుగుతోందని అసోసియెషన్ పాలక మండలి వర్కింగ్ ప్రసిడేంట్ ముత్యాల బాస్కర్,అద్యక్షులు నామని రాజు పాలకమండలి బృందం ఓ ప్రకనలో తెలిపారు.ముగ్గుల పోటీలలో పాల్గొని విజేతలుగా నిలచిన వారికీ మొదటి బహుమతి పట్టుచీర,రెండవ బహుమతి వెండి నాణెము,మూడవ బహుమతి రూ.1500.ల నగదు పురస్కారం ఉంటాయని,వారితో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకి కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని తెలిపారు.పరిసర ప్రాంత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు.

## స్కూల్ భద్రతకు అడుగు ముందుకు..

**సీసీ కెమెరాల విరాళం..**



**చెన్నూర్,జనవరి09(సూర్యరేఖ)** ప్రాథమిక పాఠశాల ఆర్కేపల్లి భీమారం మండలంకు ఆర్.ఎస్ సొల్యూషన్స్ ప్రోప్రైటర్ రాజశేఖర్ మరియు శ్రీలక్ష్మీ రెడీమేడ్ డ్రెస్సెస్ భీమారం సాయికుమార్ లు ఇద్దరూ కలిసి15 వేల విలువ గల 3 సీ.సీ కెమెరాలను (3.సిసి కెమెరాలను)అందజేయడం జరిగింది. పాఠశాల ఆవరణంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉండటానికి,విద్యార్థుల పర్యవేక్షణకు మరియు పాఠశాల ప్రహరీ గోడకు ప్రక్కనే ఆనుకొని ఉన్న హాస్టల్ విద్యార్థుల భద్రత కొరకుసహృదయంతో స్పందించి ఇరువురు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.నేటి బాలలే రేపటి పౌరులు,యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు.దానికి బీజం పాఠశాల దశలోనే పడుతుంది కాబట్టి పాఠశాల చుట్టూ ఉన్న పరిసరాలను కూడా మంచిగా ఉండాలని సదుద్దేశంతో ఈ ఆలోచన చేశామని వారు తెలిపారు.పాఠశాల సమాజంలో అంతర్భాగంగా గుర్తించి దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని,ఇంతటి విలువైన 3 సీసీ కెమెరాలను అందించినందుకు రాజశేఖర్ కి మరియు సాయి కుమార్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దరిపెల్లి స్వరూప,ఉపాధ్యాయుడు రంగు రవీంద్రచారి మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## గోవిందా పతి శ్రీవారి సేవ సమితి ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ..



**మంచిర్యాల,జనవరి09(సూర్యరేఖ)** శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గోవిందా పతి శ్రీవారి సేవ సమితి మంచిర్యాల వారి ఆధ్వర్యంలో ఏకలవ్య అనాథ ఆశ్రమంలో శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గోవిందా పతి శ్రీవారి సేవ సమితి ప్రెసిడెంట్ దొమ్మటి విజయ్ కుమార్ మాట్లాడుతూ...కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి సేవతో పాటు మానవసేవే మాధవసేవ అనే నినాదాన్ని పాటిస్తూ శ్రీనివాసుని సేవతో పాటు కమిటీ సభ్యుల కోరిక మేరకు గోవిందా పతి శ్రీవారి సేవ సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయం మేరకు సేవా భారతి అధ్యక్షతన నిర్వహిస్తున్న ఏకలవ్య ఆశ్రమంలోని పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.సేవా సమితి ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.ఈ పంపిణీ కార్యక్రమంలో మందమర్రి పట్టణానికి చెందిన జనరల్ సెక్రెటరీ పోలు సంపత్, ముఖ్య సలహాదారుడు సత్య ప్రసాద్,ట్రెజరర్ గోలి కుమార్,ముఖ్యకమిటీ సభ్యుడు బూరుగుమోహన్, రిటైర్డ్ జిఎం పిఏ ప్రసాద్,గంపచంద్రుడు,శ్రీనివాస హార్డ్ వేర్ యజమాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 10 జనవరి 2026

# కీ.శే.సంగం శంభయ్య, కీ.శే.తిరుపతమ్మ,ల జ్ఞాపకార్థం

**కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆంప్లిఫైర్, మౌత్ విరాళం..**



**ఖమ్మం,జనవరి09(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని జీడిపిపల్లి గ్రామం కీ.శే.సంగం శంభయ్యకీ.శే.తిరుపతమ్మ,ల వర్ధంతి (జనవరి 09) సందర్భంగా వారి కుమారులు మల్లయ్య కళాశాల పూర్వ విద్యార్థులు సంగం వెంకటపుల్లయ్య (మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్, భద్రాచలం) ఆధ్వర్యంలో కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఒక ఆంప్లిఫైర్ మరియు మౌత్ ను విరాళంగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి అయిన లయన్ సంగం వెంకటపుల్లయ్య విద్యార్థులకు ప్రేరణాత్మక అవగాహన తరగతి నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ షకీలాభాను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ విద్య అత్యంత కీలక దశ అని, ప్రస్తుతం పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించారు.తరాలు మారితేనే సమాజం మారుతుంది అని,మీ తరం సరైన దిశలో ముందుకు సాగితే వచ్చే తరాలు అభివృద్ధి బాటలోకి రావడం ఎంతో సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు చదువుపై మరింత దృష్టి పెట్టేలా ప్రోత్సహించిందని కళాశాల అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం సభ్యులు డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ లయన్ వెంకట పుల్లయ్య,లయన్ రఘురామ్ చేతుల మీదుగా ఆంప్లిఫైర్,మౌత్ను కళాశాల ప్రిన్సిపాల్ షకీలా భాను మరియు లెక్చరర్ కె శ్రీనివాస్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు కె.శ్రీనివాసరావు,కె.కిరణ్ కుమార్ జె.వి.ఎల్.ప్రసన్న, టి.పుల్లారావు బి.శ్రీరాములు, జి.జ్యోతి,కలావతి, నాగరాణి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రైయిన్ బో హైస్కూల్ విద్యార్థుల సంక్రాంతి సంబరాలు..



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జనవరి09 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని రైన్ బో పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సంక్రాంతి సంబరా లలలో భాగంగ విద్యార్థిని,విద్యార్థులు ముగ్గుల తో అలరించి, తెలంగాణ సాంప్రదాయం ఉట్టి పడేలా దుస్తులు ధరించి ర్యాంపుషో నిర్వహించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షఫీ బిన్ అబ్దుల్, ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు, పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు..

**భీమారం ఎస్సై కే.శ్వేత**



**చెన్నూర్,జనవరి09(సూర్యరేఖ)** చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భీమారం ఎస్సై శ్వేత తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో తనిఖీలు చేపట్టారు. ఆమె మాట్లాడుతూ...నిషేధిత చైనా మాంజా విక్ర యించరాదని వ్యాపారస్థులకు సూచించారు. చైనా మాంజా వలన వాహనదారులు గాయాల పాలవుతున్నారని,పక్షులు చనిపోతున్నాయని అన్నారు.ప్రజాహితం కోరి వ్యాపారస్థులు చైనా మాంజా విక్రయించరాదని సూచించారు.

## డ్రగ్స్ కేసులో నవదీప్‌కు భారీ ఊరట

**హైదరాబాద్ :** డ్రగ్స్ కేసులో నటుడు నవదీప్‌కు పెద్ద ఊరట లభించింది. ఆయనపై నమోదైన డ్రగ్స్ కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గుడిమల్కాపూర్‌లో నమోదైన ఈ కేసులో నవదీప్ వద్ద ఎలాంటి మత్తుపదార్థాలు దొరకలేదన్న అంశాన్ని కోర్టు స్పష్టంగా గుర్తించింది.నవదీప్ తరఫున వాదనలు వినిపించిన అడ్వొకేట్ వెంకట సిద్ధార్థ్ మాట్లాడుతూ.. ఈ కేసులో నవదీప్ పేరు కేవలం ఎఫ్ఐఆర్ లో మాత్రమే ఉందని, సంఘటన జరిగిన ప్రదేశంలో ఆయన వద్ద డ్రగ్స్ ఏవీ లభించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. స్పాట్‌లో స్వాధీనం చేసుకున్న వస్తువుల్లో నవదీప్‌కు సంబంధించిన ఆధారాలు లేవని వివరించారు.ఈ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు.. సరైన ఆధారాలు లేకుండా కేసు కొనసాగించడం సరికాదని పేర్కొంది. నవదీప్ వద్ద డ్రగ్స్ లభించనందున, ఆయనపై నమోదైన కేసును కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో నవదీప్‌కు చట్టపరంగా పెద్ద ఊరట లభించినట్టయింది.

# చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు

**ఎస్ఐ శివనీతి రాజశేఖర్**



**మందమర్రి,జనవరి09(సూర్యరేఖ)** సంక్రాంతి పండుగ నేపథ్యంలో నిషేధిత చైనా మాంజా విక్రయాలు వినియోగంపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామని పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ హెచ్చరించారు. పట్టణంలోని మార్కెట్ ఏరియాలో గాలిపటాల దుకాణాలను శుక్రవారం ఆయన తనిఖీ చేసి దుకాణం యజమానులకు, కొనుగోలుదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నైలాన్ లేదా గాజు పొడి కలిపిన రేజర్ లాంటి దారంతో గాలిపటాలు ఎగురవేయడం వలన పదునైన దారంతో మెడ,ముఖం,చేతులకు తీవ్ర గాయాలు కలిగిస్తుందని,అలాగే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు,పక్షులు,మొక్కలకు ప్రమాదకరంగా మారిందని తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని కోరారు. నిషేధిత చైనా మాంజా (నైలాన్/సింథటిక్ దారం) వాడకంపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.చైనా మాంజా గొంతుకు తగిలితే కోసుకు పోయే ప్రమాదం ఉందని,గతంలో ఇలాంటి ఎన్నో విషాద ఘటనలు జరిగాయని ఆయన గుర్తుచేశారు.అంతే కాకుండా పర్యావరణానికి మేలు చేసే పక్షులు ఈ దారానికి చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలోని ఫాన్సీ జనరల్ స్టోర్లలో నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే వారిపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తూ,చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.పిల్లలు గాలిపటాలు ఎగురవేసే సమయంలో ఏ రకమైన దారం వాడుతున్నారో తల్లిదండ్రులు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మిలాన్,బ్లూ కోల్ట్స్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్థ నిర్వహించే అధికారిక సమావేశాలకు అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలి

**సింగరేణిలో తక్షణమే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలి..**
**హెచ్ఎంఎస్ నాయకుల డిమాండ్**




**మందమర్రి,జనవరి09 (సూర్యరేఖ)**సింగరేణిలో గుర్తింపు సంఘం కాల పరిమితి ముగిసినందున తక్షణమే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని,ఎన్నికలు నిర్వహించేంత వరకు సంస్థ నిర్వహించే అధికారిక సమావేశాలకు అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని హెచ్ఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణకు ఏరియాలోని కేకే ఓసీపీ మేనేజర్ రామరాజు,లకు హెచ్ఎంఎస్ నాయకులతో కలిసి కేకే ఓసీపీ పిట్ సెక్రటరీ మౌనిక వినతి పత్రం సమర్పించారు. అనంతరం హెచ్ఎంఎస్ నాయకులు మాట్లాడుతూ...గత నెల డిసెంబర్ 27న సింగరేణి గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసిందని,గత 2023వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల సమయంలో గుర్తింపు కాల పరిమితి రెండు సంవత్సరాలుగా ఉండాలని సెంట్రల్ డిప్యూటీ లేబర్ యూనియన్ న్యూఢిల్లీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.వారి ఆదేశాల మేరకు సింగరేణిలో తక్షణమే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు కార్మిక సమస్యలపై చర్చించే అన్ని అధికారిక సమావేశాల్లో సమస్యలపై చర్చిందుకు ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించి సమాన హోదా ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్ వెల్ది సుదర్శన్,ఏరియా వైస్ ప్రెసిడెంట్ బెడ్డల విజయ్ కుమార్,నాయకులు పుల్లూరి మహేష్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## భద్రతా అంశాలపై విద్యార్థులకు అవగాహన..



**చెన్నూర్,జనవరి09 (సూర్యరేఖ)** సంక్రాంతి సెలవుల సందర్భంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని భీమారం ఎస్.ఐ.శ్వేత అన్నారు. కస్తూరి బా పాఠశాలలో విద్యార్థినులతో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు సైబర్ మోసాలు,ఓటీపీ మోసాలు,ఏపీకే ఫైళ్ల వల్ల కలిగే ప్రమాదాలు సామాజిక మాధ్యమాల ప్రభావం, పిల్లలపై వేధింపులు ఆత్మహత్య ఆలోచనలు అలాగే విద్య ప్రాధాన్యత వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.సోషల్ మీడియాలో వచ్చే తెలియని లింకులు డౌన్‌లోడ్ చేయవద్దని,ఎవరికీ ఓటీపీ వివరాలు ఇవ్వకూడదని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పోలీస్ సిబ్బంది సమ్మయ్య స్రవంతి,హోంగార్డు సంతోష్,మరియు విద్యార్థినిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాచారం,హెచ్ఎంటినగర్ డివిజన్లలో పతంగులు పంపిణీ చేసిన జిల్లా బిజెపి నేత పోతగాని గోపాల్ గౌడ్



**ఉప్పల్,జనవరి09(సూర్యరేఖ)**సంక్రాంతి సందర్భంగా నాచారం హెచ్ ఎంటినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో గాలిపటాలను (పతంగ్) మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ...డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ సంక్రాంతి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.పిల్లలు పతంగులు ఎగురవేసేప్పుడు పెద్దలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రమాధాకరమైన చైనా మాంజాల ను వాడొద్దని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, రాజిరెడ్డి,యోగేశ్వర్ రెడ్డి,మొర నర్సింహా రెడ్డి,రమేష్,గంధమల్ల గోపి,నవీన్ చింటు, మంజులవాణి,అరుణ,కళావతి,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఆర్ఆర్ లో వరి టెక్నాలజీ లైసెన్స్ ను సందీప్ చందూర్ కు అందజేత..






**రాజేంద్రనగర్,జనవరి09(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) డీఆర్ఆర్ ధాన్ 48వరి రకానికి సంబంధించిన టెక్నాలజీ లైసెన్సును శుక్రవారం తెలంగాణకు చెందిన అభిరామ్ నేచురల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు సందీప్ చందూర్ కు అందజేసింది.ఈ సందర్భంగా ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షి రామన్ సుందరం మాట్లాడుతూ...డీఆర్ఆర్ ధాన్ 48వరి రకం తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్నందు వల్ల టైప్-2డయాబెటిస్తో బాధపడే వ్యక్తులు తీసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు.ఈ వరి రకం తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ పాటు అధిక జింక్ కలిగి ఉంటుందన్నారు. ఎండాకు తెగులును తట్టుకునే శక్తి కలిగి ఉంటుందన్నారు.అభిరామ్ నేచురల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ లైసెన్సు తీసుకోవడం ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఆసక్తి గల వినియోగదారులకు ఆర్ఆర్ ధాన్ 48రకం వరి భియ్యాన్ని విక్రయించుకోవచ్చన్నారు.అదనంగా సంస్థ విత్తనాలను “వృద్ధి సీడ్“బ్రాండ్ ద్వారా,బియ్యాన్ని “బెటర్ గ్రేన్“ బ్రాండ్ ద్వారా మార్కెట్లో అందించనున్నట్లు ప్రకటించింది.

# ఖీయాక్షన్ క్వీన్‌లా సమంత.. సరికొత్త వెర్షన్‌లా మా ఇంటి బంగారం.. టీజర్ అదిరిందిగా..

చాలా కాలం తర్వాత తిరిగి సినిమాల్లో యాక్టివ్ అయ్యింది సమంత. రెండేళ్ల తర్వాత శుభం సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఇప్పుడు మా ఇంటి బంగారం సినిమాతో మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయ్యింది. నందినీ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సమంత భర్త రాజ్ నిడిమోరు కథ అందించారు. ఈ చిత్రాన్ని సామ్ తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ఇది ఆమె నిర్మాణ సంస్థ నుంచి వస్తున్న రెండో సినిమా కావడం విశేషం. ఇటీవల విడుదలైన పోస్టర్ ఆకట్టుకుంది. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఇందులో సామ్ ఫుల్ యాక్షన్ మోడ్ లో కనిపిస్తున్నారు. చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరిలో కలిసిపోతుంది.. ప్రారంభమైన ఈ టీజర్ ఆసక్తికరంగా సాగింది. చాలా కాలం తర్వాత పూర్తి స్థాయి సినిమాతో అడియన్స్ ముందుకు వస్తుంది. ఇందులో సామ్ లుక్స్, యాక్టింగ్ మరోసారి ఆకట్టుకున్నాయి. మా ఇంటి బంగారం సినిమాలో సమంత యాక్షన్ సీక్వెన్స్ ఉన్నాయని టీజర్ చూస్తుంటే తెలుస్తోంది. బస్సులో సామ్ ఫైట్ మాత్రం నెక్స్ లెవల్ అనిపిస్తుంది. మొత్తానికి చిన్న టీజర్ తోనే సినిమా ఎలా ఉండబోతుందో చెప్పేశారు మేకర్స్. బేబీ సినిమా తర్వాత సమంత, నందినీరెడ్డి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. నిజానికి వీరిద్దరు చాలా క్లోజ్ ఫ్రెండ్స్. ఇక చాలా కాలంగా సక్సెస్ కోసం వెయిట్ చేస్తున్న నందినీరెడ్డి.. ఇప్పుడు మా ఇంటి బంగారం సినిమాతో హిట్టు కొట్టడం ఖాయమని తెలుస్తోంది. మొత్తానికి సమంత కంబ్యాక్ ఒక రేంజ్ లో ఉండేలా ఉందని ఈ టీజర్ చూస్తేనే అర్ధమవుతుంది.








# ఆస్కార్ రేసులో 4 భారతీయ చిత్రాలు 'కాంతార', 'తన్వి ది గ్రేట్' సహా బరిలో ఉన్న సినిమాలు ఇవే!

సినీ ఇండస్ట్రీలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 98వ ఆస్కార్ అవార్డుల సందడి మొదలైంది. అంతర్జాతీయ వేదికపై అప్పుడే మొదలైంది. తాజాగా అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ విడుదల చేసిన 'రిమైండర్ లిస్ట్'లో భారత్ నుండి ఏకంగా నాలుగు చిత్రాలు చోటు దక్కించుకుని సంచలనం సృష్టించాయి. మొత్తం 201 చిత్రాలతో కూడిన ఈ జాబితాలో నిలిచిన సినిమాలు 'ఉత్తమ చిత్రం' కేటగిరీలో పోటీ పడేందుకు అర్హత సాధించాయి. ఇందులో రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన కన్నడ బ్లాక్ బస్టర్ 'కాంతార: ఎ లెజెండ్ చాప్టర్ 1' గ్లోబల్ స్థాయిలో తన పట్టు నిలుపుకోగా, అనుపమ్ ఖేర్ దర్శకత్వం వహించిన హిందీ చిత్రం 'తన్వి ది గ్రేట్' ఆస్కార్ రేసులో నిలిచి అందరినీ షాక్‌కి గురిచేసింది. ఇక వీటితో పాటు భారతీయ పురాణ నేపథ్యంలో వచ్చిన బహుభాషా యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ', నూతన దర్శకుడు అభిషన్ జీవింత్ తెరకెక్కించిన తమిళ చిత్రం 'టూరిస్ట్ ఫ్యామిలీ' కూడా ఈ అర్హత జాబితాలో చోటు దక్కించుకున్నాయి. రాధికా ఆప్టే నటించిన 'సిస్టర్ మిడ్‌నైట్' (ఖఖ–×అఒఋ కో–ప్రొడక్షన్) సైతం ఈ పోటీలో ఉండటం విశేషం. మరోవైపు భారత్ నుంచి అధికారికంగా పంపబడిన నీరజ్ ఘైవాన్ చిత్రం 'హోమ్‌బౌండ్' ఇప్పటికే 'ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్' కేటగిరీలో టాప్–15 షార్ట్‌లిస్ట్‌లో నిలిచి భారీ ఆశలు రేకెత్తిస్తోంది. ఆస్కార్ నిబంధనల ప్రకారం.. ఈ చిత్రాలన్నీ 2025లో అమెరికాలోని ప్రధాన మెట్రోపాలిటన్ ఏరియాల్లో కనీసం ఏడు రోజులు థియేటర్లలో ప్రదర్శితమై ఉండటంతో పాటు ఆస్కార్ అకాడమీ సూచించిన 'ఇన్‌క్లూజన్ స్టాండర్డ్స్' ప్రమాణాలను విజయవంతంగా పూర్తిచేశాయి. అయితే ఈ జాబితాలో ఉన్నంత మాత్రాన నామినేషన్ దక్కినట్లు కాదని, అకాడమీ సభ్యుల రహస్య ఓటింగ్ ప్రక్రియ తర్వాతే అసలు విజేతలు ఎవరో తెలుస్తుందని గుర్తుంచుకోవాలని సినీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఈ ఉత్కంఠకు తెరదించుతూ 2026 జనవరి 22న తుది నామినేషన్ల జాబితాను అకాడమీ ప్రకటించనుంది. ఇక ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూసే 98వ ఆస్కార్ అవార్డుల ప్రధానోత్సవ వేడుక 2026 మార్చి 15న లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్లో వైభవంగా జరగనుంది. మొత్తం 24 విభాగాల్లో ఈ అవార్డులను అందజేయనుండగా, ఉత్తమ చిత్రం కేటగిరీలో 10 సినిమాలకు, మిగిలిన విభాగాల్లో ఐదేసి సినిమాలకు నామినేషన్లు దక్కనున్నాయి.



# టాక్సిక్ సినిమాకు యశ్ రెమ్యునరేషన్ అన్ని కోట్లా.. ? అందరి కంటే ఎక్కువ ఆ హీరోయిన్‌కే..!!

కన్నడ సూపర్ స్టార్ యష్ 'కేజీఎఫ్ 2' సినిమాతో విపరీతమైన పాపులర్ అయ్యాడు. కేజీఎఫ్ 1, 2 చిత్రాలతో పాన్ ఇండియా లెవల్లో మంచి క్రేజ్ సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు అతడి నుంచి రాబోయే చిత్రం 'టాక్సిక్'. కొన్నాళ్లుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ ఆకట్టుకున్నాయి. కానీ గురువారం యశ్ పుట్టిన రోజు సందర్భంగా విడుదలైన టీజర్ మాత్రం వేరేలెవల్. ఈ సినిమాలో అతని అద్భుతమైన నటన చూసి, అభిమానులు ఫిదా అయ్యారు. దీంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చుద్దామా అని ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఈ మూవీ సినిమా 2026 లో అతిపెద్ద బ్లాక్ బస్టర్ చిత్రంగా నిలుస్తుందని చెబుతున్నారు. ఈ టీజర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో ఈ సినిమాకు యష్ ఎంత పారితోషికం తీసుకున్నాడనే చర్చ మొదలైంది. ఈ సినిమాకు నటుడు యష్ 50 కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటున్నాడని టాక్ నడుస్తుంది. యష్ నటించిన ఈ సినిమా బడ్జెట్ దాదాపు రూ. 300 కోట్లు. కియారా అద్వానీ ఈ సినిమా కోసం రూ. 15 కోట్లు పారితోషికం తీసుకుంది. ఇది ఆమె మొదటి సినిమాల కంటే చాలా ఎక్కువ. ఈ సినిమా కోసం నయనతార 12 నుంచి 18 కోట్ల రూపాయల ఫీజు తీసుకుంది. రుక్మిణి వసంత్ మెలిస్సా 3 నుంచి 5 కోట్ల రూపాయల ఫీజు తీసుకుంది. హుమా ఖురేషి, తారా సుతారియా 2 నుంచి 3 కోట్ల రూపాయల ఫీజు తీసుకున్నారు. ఈ టీజర్ 21 గంటల్లో సరిగ్గా 47 మిలియన్ వ్యూస్ సాధించింది.

# పెళ్లయిన 4 నెలలకే ప్రెగ్నెంట్? స్పందించిన హీరోయిన్

హీరోయిన్, చిన్నారి పెళ్లికూతురు ఫేమ్ అవికా గోర్ గతేడాది పెళ్లిపీటలెక్కింది. ప్రియుడు మిలింద్ చంద్వానీని 2025 సెప్టెంబర్ 30న వివాహం చేసుకుంది. తాజాగా ఈ జంట ఓ వ్లాగ్‌లో త్వరలోనే ఒక కొత్త ప్రయాణం మొదలు కానుందని ప్రకటించింది. దీంతో అవికా ప్రెగ్నెంట్ అంటూ ప్రచారం ఊపందుకుంది. ఈ రూమర్స్‌ను తాజాగా అవికా గోర్ కట్టిపారేసింది. నేను గర్భవతిని కాదు, అలాంటి విశేషం ఏం లేదు. కాపోతే త్వరలోనే ఓ శుభవార్త చెప్తాను, అదేంటో తెలుసుకోవాలంటే కొంతకాలం ఆగాల్సిందే! అని చెప్పింది. అవికా– మిలింద్ 2020లో హైదరాబాద్‌లో తొలిసారి కలుసుకున్నారు. మ్యూచువల్ ఫ్రెండ్స్ ద్వారా వీరి మధ్య పరిచయం ఏర్పడింది. కొంతకాలానికే ఆ స్నేహం ప్రేమగా మారింది. 2025 జూన్‌లో ఈ లవ్‌బర్డ్స్ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. అదే ఏడాది 'పతీ పత్నీ ఔర్ పంగా' అనే రియాలిటీ షోలో పెళ్లి చేసుకున్నారు. అవికా విషయానికి వస్తే.. చిన్నారి పెళ్లికూతురు సీరియల్‌తో బాలనటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఉయ్యాల జంపాల చిత్రంతో హీరోయిన్‌గా మారింది. లక్ష్మీ రావే మా ఇంటికి, సినిమా చూపిస్త మావ, ఎక్కడికి పోతావు చిన్నవాడ, 10వ తరగతి క్లాస్ డైరీస్, షణ్ముఖ వంటి పలు తెలుగు సినిమాలు చేసింది.



# దర్శకుడిగా లోకేష్ కనగరాజ్ స్నేహితుడు.. ఇంట్రెస్టింగ్‌గా '29' టైటిల్ టీజర్




లోకేష్ కనగరాజ్ స్నేహితుడు, రచయితగా ఆయన చిత్రాలకు (మాస్టర్, విక్రమ్, లియో) పనిచేసిన రత్న కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం '29'. ఈ సినిమా టైటిల్ టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. కోలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ సినిమాలకు రచనలో భాగస్వామిగా ఉంటూ మాస్టర్, విక్రమ్, లియో వంటి సినిమాలను తెరకెక్కించడమే కాకుండా.. 'మేయాత మాన్', 'ఆడై' వంటి విభిన్న చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న రత్న కుమార్ మళ్లీ మెగా ఫోన్ పట్టారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం '29'. ఈ సినిమా టైటిల్ టీజర్‌ను తాజాగా చిత్ర యూనిట్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సినిమా టీజర్ చూస్తుంటే.. చెన్నై నగరంలో 29 ఏండ్ల వయసున్న సత్య అనే యువకుడి చూట్టు ఈ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఒక వ్యక్తికి 29 ఏళ్ల వయసు అంటే అది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు.. బాధ్యతలు, గమ్యం మరియు వ్యక్తిగత అస్తిత్వం కోసం చేసే ఒక పోరాటం అనే కోణంలో ఈ సినిమా ఉండబోతున్నట్లు టీజర్ హింట్ ఇచ్చింది. విధు ప్రీతి అస్రాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మాస్టర్ మహేంద్రన్, అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ మరియు కార్తీక్ సుబ్బరాజ్ సంయుక్తంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రం 2026 ఫిబ్రవరి లేదా మార్చి నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,